DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH HYDERABAD
NEWS PAPER RECORDS
FILE COPY

Regd: No. H 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు: 7 నయా పైసలు

ఆంధ్రజనత

సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం

పోలెండ్‌లో మద్యనిషేధోద్యమం

వార్సా, నవంబర్ 20

వచ్చే సంవత్సరం ప్రారంభం నుంచి పోలెండ్‌లోని త్రాగుబోతులకు లోడ్కా తగ్గించి ఇవ్వబడుతుందని, బహిరంగంగా త్రాగి తిరిగే వారికి విధింపబడే శిక్షలు హెచ్చు చేయ బడతాయని నేడు ప్రభుత్వం ప్రకటించినది.

మద్యనిషేధోద్యమానికి సంబంధించిన చర్యలలో ఇదొక భాగం మాత్రమే అని కూడా పై ప్రకటన తెలుపుతున్నది.

ఇరాక్ మాజీ ప్రధానికి ఉరిశిక్ష

లండన్, నవంబర్ 19

గత జూలై మాసంలో సైనిక తిరుగుబాటు జరిగినప్పుడు ఇరాక్ ప్రధాన మంత్రిగా ఉన్న అహ్మద్ ముఖ్తార్ బాబన్‌కు బాగ్దాద్‌లోని ప్రత్యేక సైనిక న్యాయస్థానం ఈరోజున ఉరి శిక్షను విధించినది.

మరికొందరు ఇరాక్ మాజీ ప్రభుత్వాధికారులకు కూడా పై న్యాయస్థానం కారాగార శిక్షలు విధించటం జరిగింది.

ఇరాక్ మాజీ ప్రధాని అయిన టుఫిక్ అల్ సుయిదీకి యావజ్జీవ కఠిన నరకం విధింపబడినది. జరిమానా కూడా వేయబడినది.

సంపుటి 4 హైదరాబాద్, శుక్రవారం 21-11-1958 సంచిక 140

సైనిక నియంతృత్వంగల దేశంలో భవిష్యత్పరిణామాలు అనిశ్చితం

పాకిస్తాన్ ప్రస్తుత పరిస్థితులపై లోక్‌సభలో శ్రీమతి లక్ష్మీమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 20

పాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన పరిణామాలు-అది మన పొరుగుదేశం కనుక, పైగా దురదృష్టవశాత్తు ఆదేశంతో మన సంబంధాలు అంతబాగా లేవు కనుక-ప్రత్యేకించి భారతదేశానికి అవి మరీ మరీ ముఖ్యంగా గమనించ దగ్గ విషయాలని విదేశాంగ శాఖ ఉప మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ నేడు లోక్‌సభలో అన్నారు.

పాకిస్తాన్‌లో ఇటీవల జరిగిన పరిణామాలపై శ్రీయుతులు ప్రతాప కేసరి దేవ్, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన తదితర సభ్యులు మరికొంత మంది నేహూ అభిప్రాయాన్ని వెల్లడించమని కోరిన సందర్భంలో శ్రీమతి లక్ష్మీ మీనన్ ఆయన తరఫున లోక్‌సభలో ఈరోజున ఒక ప్రకటన చేశారు.

శ్రీమతి మీనన్ ఆ ప్రకటనలో ఇలా అన్నారు:

"సైనిక పరిపాలన క్రింద ఉన్న ఒక దేశంలో పరిస్థితులు ఎప్పుడూ సవిధంగా ఉండేది చెప్పటం కష్టం. పాకిస్తాన్‌లో ప్రస్తుతం ఏర్పడిన పరిస్థితిని గూర్చి భారత ప్రభుత్వం గాని, ప్రజలుగాని విచారించటానికి తగిన కారణంలేదు. అయినప్పటికీ మనం అప్రమత్తులమై ఉండటానికి మట్టుకు వీలులేదు. పరిస్థితి బాగుపడుతుందనే ఆశిద్దాం. అయినప్పటికీ అత్యవసర పరిస్థితి ఏదైనా ఎదురైతే దానిని ఎదుర్కొనటానికి మనం సిద్ధంగా ఉండాలి."

శ్రీమతి మీనన్ ఇంకా ఇలా అన్నారు:

"పరిస్థితి ఏ విధంగా ఉండేదీ జాగ్రత్తగా కనిపెట్టి చూస్తూ ఉందాం. కొత్త విషయం ఏదైనా ఉంటే అవసరం వచ్చినప్పుడల్లా అది సభ వారికి తెలియ జేయబడుతుంది."

పాకిస్తాన్‌లో విప్లవం అనంతరం ఇండియా, తూర్పు పాకిస్తాన్ సరిహద్దు

(మిగతా 4 వ పేజీ లో)

రైల్వే 'కమర్షియల్' గుమాస్తాల సంఘం

మాజీమంత్రి డాక్టర్ మేల్‌కోటే ప్రారంభం

హైదరాబాద్, నవంబరు 20

సికింద్రాబాద్ డివిజన్ అఖిలభారత రైల్వే "కమర్షియల్" గుమాస్తాల సంఘాన్ని పార్లమెంటు సభ్యుడు, మాజీ హైదరాబాద్ మంత్రి ఐన డాక్టర్ మేల్‌కోటే గత శనివారంనాడు ఇక్కడ ప్రారంభించారు. సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ ఆలిమ్ అధ్యక్షత వహించారు.

జాతీయ రైల్వేమజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి శ్రీమల్లికార్జునరావ్ ప్రసంగిస్తూ "కమర్షియల్" గుమాస్తాల పరిస్థితులు దుర్భరంగా ఉన్నవనీ, రైల్వేవారు వాటిని వెంటనే చక్కబరచాలనీ అన్నారు.

డాక్టర్ మేల్‌కోటే సంఘాన్ని ప్రారంభిస్తూ కార్మికులలో ఐక్యం అత్యవసరమని ఉద్బోధించారు. కార్మికుల సంక్షేమాన్ని సదాదృష్టిలో ఉంచుకోవాలని సంఘాన్ని కోరారు.

వర్తమాన సంవత్సరానికి డాక్టర్ మేల్‌కోటే గౌరవ అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

మంగళగిరి టి. బి. శానిటోరియమ్‌లో పిల్లల విభాగానికి, చికిత్సాలయానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నవంబర్ 16వ తేదీన శంకుస్థాపన జరుపుతున్న దృశ్యం.

మహిళలకు ప్రత్యేకంగా 3 పాఠశాలలు

వితంతువులకు, అనాథలకు సహాయం చేసే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ పథకం

అక్షరాస్యులైకూడా కష్టాలనుభవిస్తున్న మహిళలకు సాధారణ విద్యను గరపటానికి, ఉపాధ్యాయినులుగా వారికి శిక్షణ నివ్వటానికి 3 ప్రత్యేక పాఠశాలలను నెలకొల్పే పథకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసింది.

ఈ పాఠశాలలలో 18,35 సంవత్సరాల నడుమ వయస్సులో ఉన్న వితంతువులు, అనాథలు, పేద ఇల్లాండ్రు చేర్చుకో బడతారు.

ఈ విధమైన పాఠశాలలు భారతదేశంలో మరెక్కడా లేవని భావింపబడుతున్నది. వీటిని వచ్చేనెల మధ్య భాగంలో ప్రారంభించటానికి తగిన పర్యాట్లు జరుగుతున్నాయి.

నెల్లూరు మినహాగా ఉన్న కోస్తాంధ్ర ప్రాంతంలోను, నెల్లూరు జిల్లా కలిసిన రాయలసీమ ప్రాంతంలోను

(మిగతా 4వ పేజీలో)

ఉజ్జయినిలో రాష్ట్రపతి

ఉజ్జయిని, నవంబర్ 20

ఈరోజున ఇచట ప్రారంభమైన కాళిదాస జయంత్యుత్సవాలలో పాల్గొనటానికి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ఈ మధ్యాహ్నం న్యూఢిల్లీ నుంచి ఇచటికి వచ్చారు.

ఈ ఉత్సవాలు 3 రోజులపాటు జరుగుతాయి.

ఉత్కళ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని రాజీనామా

కటక్, నవంబర్ 20

ఉత్కళ్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి, ఒరిస్సా శాసన సభలోని కాంగ్రెస్ పార్టీ చీఫ్ విప్ పదవికి శ్రీ బిరెన్ మిత్ర రాజీనామా ఇచ్చారని యు.సి.సి.సి. కార్యదర్శి శ్రీ భవాని చరణ్ పట్నాయక్ తెలుపుతున్నారు.

యు.సి.సి.సి. అధ్యక్ష పదవికి రాజీనామానిస్తూ శ్రీ మిత్ర 18 వ తేదీన వ్రాసిన లేఖ తమకు నేటి ఉదయమే అందినదని శ్రీ పట్నాయక్ నేడు పి.టి.ఐ. విలేఖరితో అన్నారు.

శ్రీ మిత్ర తన రెండు పదవులకు రాజీనామా నివ్వటానికి గల కారణాలు మాత్రం తమ లేఖలో సూచించ లేదని కూడా శ్రీ పట్నాయక్ అన్నారు.

అహమ్మదాబాద్, నవంబర్ 20

గుజరాత్ జనతా పరిషత్ నిర్వహిస్తున్న స్మారక విగ్రహ సత్యాగ్రహం సందర్భంలో ఈ రోజున 8 మంది అరెస్టు చేయబడినారు.

బెర్లిన్ ఆక్రమణ పరిస్థితి

అడనాయర్‌తో రష్యా రాయబారి సంభాషణలు

బోన్, నవంబర్ 20

బెర్లిన్ ఆక్రమణ పరిస్థితిని అంతం చేయటానికి సంబంధించి పశ్చిమ జర్మనీలోని సోవియట్ రాయబారి ఆండ్రెస్మిర్నోవ్ నేటిదినం ఛాన్సెలర్ అడనాయర్‌ను కలుసుకొని తన దేశం వైఖరిని అయనకు తెలియజేసినట్టు సోవియట్ రాయబార కార్యాలయ ప్రతినిధి ఒకరు నేడు ఇక్కడ అన్నారు.

పై ఇరువురు తమ సంభాషణలో ఏం మాట్లాడుకొన్నదీ రష్యా రాయబార కార్యాలయ ప్రతినిధిగాని పశ్చిమ జర్మనీ ప్రభుత్వ ప్రతినిధిగా వెల్లడించటానికి అంగీకరించలేదు.

న్యూఢిల్లీ, నవంబర్ 20

రష్యా సహాయంతో దేశంలో ఇనుము ఉత్పత్తి చేయటానికి భారత ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ ఎమ్.ఎమ్. షా నేడు లోక్‌సభలో అన్నారు.

ఇండియా విదేశ మారకం అవసరాలు

మరో అంతర్జాతీయ సమావేశం పరిశీలన జరపనున్నట్టు ప్రపంచ బ్యాంకు ప్రతినిధి వెల్లడి

వాషింగ్‌టన్, నవంబర్ 20

భారతదేశం విదేశ మారక ద్రవ్యావసరాలపై తిరిగి మరో సారి అంతర్జాతీయ చర్చలు జరగగలవని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ఒకరు నేడు తెలిపారు. అయితే ఈ చర్చలకు ఇంత వరకు తేదీ కాని, స్థలం కాని నిర్ణయించటం మట్టుకు జరగలేదని ఆయన అన్నారు.

వాషింగ్‌టన్ ఆర్థిక వర్గాలవారు న్యూఢిల్లీలో భారత ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న చేసిన ఒక ప్రకటనలో ఏకీభావాన్ని ప్రకటించారు. శ్రీ మొరార్జీ తమ ప్రకటనలో 1931 మార్చితో అంతం కానున్న ద్వితీయ ప్రణాళిక యొక్క తుది రెండేళ్ళలో ఇండియా విదేశ మారకంలో ఏర్పడ గల 65 కోట్ల డాలర్ల విదేశ మారకం కొరతను తీర్చే ఉద్దేశంతో ఈ సంప్రదింపులు సాగించ బడతాయని అన్నారు.

ఈ సమస్యను రెండు భాగాలుగా చేసి పరిష్కరించటానికి ప్రయత్నించటం జరుగుతుందనిఇక్కడి వర్గాలవారు అంటున్నారు. రానున్న చర్చలలో 1959-60 సంవత్సరపు అవసరాలు, తర్వాత మళ్లీ జరిగే చర్చలలో 1960-61 సంవత్సరపు అవసరాలు గురించి పరిశీలించటం జరుగుతుందని వెల్లడించారు.

నాగార్జునసాగర్ క్రింది గ్రామాలు

ఆంధ్ర విశ్వవిద్యాలయంవారి సాంఘిక-ఆర్థిక సర్వే

విశాఖపట్నం, నవంబరు 20

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆర్థిక గణాంక శాఖవారు నాగార్జునసాగర్ ప్రాజెక్టువల్ల లాభపడే దాదాపు 40 గ్రామాలలో సమూనా సాంఘిక-ఆర్థిక సర్వే కొనసాగిస్తారు.

కాల్వలమండి సాగునీరు సరఫరా కాగానే ఆ నీటివల్ల కాల్వలక్రింద ఉన్న గ్రామాలు ఆర్థికంగా లాభపడేటట్లు ప్రభుత్వం చేయ వీలవడానికిగాను ఈ సర్వే జరుగుతున్నది.

ఇందుకుగాను నాగార్జునసాగర్ బోర్డు 2.3 లక్షల రూపాయలు మంజూరు చేశారు.

ఉప రాష్ట్రపతి ఢిల్లీ చేరిక

బొంబాయి, నవంబర్ 20

యు.నెస్కో సమావేశానికిగాను భారత ప్రతినిధివర్గ నాయకుడుగా పారిస్, ఆతర్వాత పశ్చిమ జర్మనీలో పర్యటించిన భారత ఉపాధ్యక్షుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ డచ్సెల్ డార్ఫ్‌నుంచి విమానంలో బొంబాయి వచ్చి నేటి రాత్రికి ఆయన తిరిగి ఢిల్లీ చేరుకొన్నారు.

సికిందరాబాద్ కార్పొరేషన్ సమావేశం

హైదరాబాద్, నవంబర్ 19

ప్రతి నెలా జరిగే సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశం నవంబర్ 24 వ తేదీసాయంకాలం 4 గంటలకు కార్పొరేషన్ హాలులో జరుగుతుంది.

కేరళ సభలో కొట్లాట

ఎనిమిది మందికి గాయాలు

కొచ్చిన్‌రేవు, నవంబర్ 20

స్థానిక మండల కాంగ్రెస్ కమిటీ యాజమాన్యాన గత మంగళ వారంరాత్రి ఇచటజరిగిన బహిరంగసభలో ప్రేక్షకులలోని రెండు వర్గాలకు చెందిన వారు కొట్లాటకు దిగటంవల్ల 8 మంది గాయపడ్డారని, అందులో ఒకని పరిస్థితి విషమంగా ఉన్నదని పోలీసు శాఖ నుంచి వచ్చిన వార్తలు తెలుపు తున్నాయి.

గాయపడినవారు స్థానిక వైద్యాలయంలో చికిత్స పొందారు. వారిలో ఒకరు వైద్యాలయంలో "ఇన్ పేషంట్"గా చేర్చుకోబడినారు.

ఈ సందర్భంలో రెండు కేసులు నమోదు చేయబడినట్టుగా పోలీసులు తెలుపుతున్నారు.

కేరళలోని ప్రస్తుత ఆహార పరిస్థితిని ఒక ఉపన్యాసకుడు విమర్శించటంతో తగాదా ప్రారంభమయింది. ప్రేక్షకులలో ఉన్న ఒక వర్గంవారు సభను వెంటనే ఆపవలసిందిగా కోరారు. కాని అలా జరగకపోవటంవల్ల సభలో కల్లోలం బయలుదేరింది. ఆ వెంటనే పోలీసులు వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారని తెలుస్తున్నది.

బ్రిటిష్ బ్యాంకు రేటు తగ్గింపు

లండన్, నవంబర్ 20

బ్రిటిష్ బ్యాంకు రేటు నాల్గు శాతం నుంచి ఈ రోజున ఒకటిన్నర శాతానికి తగ్గించబడినది.

తూర్పు కోస్తాలో తుఫాను సూచన

మద్రాసు-కడలూర్‌ల మధ్య

మద్రాసు, నవంబర్ 20

మద్రాసు-కడలూర్‌ల మధ్య రేపటి రోజున ఏదో ఒక సమయంలో, గంటకు 50 మైళ్ళ వేగం గల తుఫాను గాలి వీస్తుందని వి.సంబాకం నక్షత్ర పేధశాల నేడు సూచించింది.

గత రెండు మూడు రోజులుగా నగరంలో వీస్తున్న తుఫానుగాలి పెద్ద తుఫానుగా పరిణమించ వచ్చునని, మద్రాసు సమీపంలోనే ఎక్కడో అక్కడ మంచి దెబ్బతీయ వచ్చునని ఇచటి శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

ఈ సందర్భంలో జాగ్రత్తగా ఉండవలసిందని ప్రజను హెచ్చరించ వలసిందిగా నగర పోలీసులు ఆదేశింపబడ్డారు.

జనీవా, నవంబర్ 20

ఆకస్మిక సైనిక దాడుల నిరోధానికి సంబంధించిన సమావేశంలో పశ్చిమ రాజ్యాల ప్రతినిధులు, కమ్యూనిస్టు దేశాల ప్రతినిధులు ఈరోజున గంటసేపు చర్చలు జరిపారు. కాని, అజండా విషయంలో ఒప్పందానికి రాలేక పోయినారు.

ట్రిబ్యునల్ తీర్పు నిలుపుదల

శ్రీరాజుగారి అప్పీలుపై హైకోర్టులో వచ్చే ఫిబ్రవరిలో విచారణ ప్రారంభం

హైదరాబాద్, నవంబర్ 20

రాష్ట్రశాసనసభ్యులకి ప్లానింగ్, అభివృద్ధిమంత్రి శ్రీ వి. బి. రాజుగారి ఎన్నికను రద్దుచేస్తూ ఎన్నికల ట్రిబ్యునల్ జారీ చేసిన ఉత్తర్వును ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణ రాజుగారలతో కూడుకొన్న డివిజన్ బెంచి ఈ రోజున తాత్కాలికంగా నిలిపివేసినది.

ఈ తాత్కాలిక నిలిపివేత డిసెంబర్ ఒకటవ తేదీవరకు అమలులో ఉంటుంది. తమ అప్పీలుపై తీర్పు ఇచ్చేవరకు ట్రిబ్యునల్ ఉత్తర్వును నిలిపి వేయాలని శ్రీ రాజుగారు పెట్టుకున్న పిటిషన్‌పై డిసెంబర్ ఒకటవ తేదీనాడు తుది నిర్ణయం గైకొనబడుతుంది.

అప్పీలుపై విచారణ 1959 ఫిబ్రవరి మొదటివారంలో ప్రారంభించ బడుతుంది.

శ్రీ రాజుగారు 1957 ఎన్నికలలో హైదరాబాద్ నగరంలోని ఆసఫ్‌నగర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు. ఆయన ఎన్నిక చెల్లనేరదనీ, ఆయనతో పోటీచేసి ఓడిపోయిన వారిలో ఒకడైన శ్రీ వందేమాతరం రామచంద్రరావు(స్వతంత్ర)పిటిషన్ పెట్టారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపినఎన్నికల ట్రిబ్యునల్ శ్రీ రాజుగారు అక్రమ చర్యలకు పాల్పడినారని అంటూ ఆయన ఎన్నికను గత శుక్రవారంనాడు రద్దు చేసినది. ఓటర్లను పోలింగ్ కేంద్రానికు చేరవేయటానికి శ్రీ రాజుగారి అనుమతితో రిక్షాలు, కార్లు ఉపయోగించబడినవని, శ్రీ రాజుగారి ఎన్నికల ఖర్చు నిర్ణీత గరిష్ఠ పరిమితి 7000 రూపాయల కంటె చాలా హెచ్చినదని ట్రిబ్యునల్ పేర్కొన్నది.

రాష్ట్రశాసనసభ్యుల సమావేశం నవంబర్ 24 వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నదిగనక, తమ అప్పీలుపై తుది నిర్ణయం గైకొనబడేవరకు ట్రిబ్యునల్ ఉత్తర్వును నిలిపి వేయనట్లయితే తమకు తీవ్ర నష్టము, అసౌకర్యము కలుగ గలదని శ్రీ రాజుగారు తమ పిటిషన్‌లో పేర్కొన్నారు.

తమ అప్పీలులో శ్రీ రాజుగారు ఓటర్లను చేరవేయటానికి రిక్షాలు, కార్లు అద్దెకు తీసుకొనబడినవని నిర్ణయించ

(మిగతా 4 వ పేజీలో)

అఖిలభారతరచయితల సమావేశం భువనేశ్వర్‌లో డిసెంబర్ 30న ప్రారంభం

బొంబాయి, నవంబర్ 20

పి. ఇ. ఎన్. క్లబ్ అఖిల భారత సంఘ రజతోత్సవాల సందర్భంలో డిసెంబరు 30వ తేదీ నుంచి భువనేశ్వర్ (ఒరిస్సా) లో ఐదవ అఖిలభారత రచయితల సమావేశం ఏర్పాటు చేయబడనున్నదని శ్రీమతి సోఫియా వాడియా ఈ రోజున జరిగిన పత్రికా విలేకరుల సోష్ఠిలో వెల్లడించినేనింది.

ఈ సమావేశం 3 రోజుల పాటు జరుగుతుంది. పి.ఇ.ఎన్. అఖిల భారత సంఘాధ్యక్షులైన ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ ఈ సమావేశానికు ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రధాని నెహ్రూ కూడా ఈ సమావేశాలలో పాల్గొంటారని భావింపబడుతున్నది.

సమావేశాన్ని ఒరిస్సాలో జరుపవలసి వరిగా ముఖ్య మంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ పంపిన ఆహ్వానాన్ని పురస్కరించుకుని భువనేశ్వరంలో సమావేశాన్ని ఏర్పాటు చేయటం జరిగిందని కూడా శ్రీమతి వాడియా తెలియ పరిచింది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడుగా బహుశా శ్రీ మెహతాబ్ వ్యవహరించ వచ్చునని భావింపబడుతున్నది.

ఉపరాష్ట్రపతికి ప్రెసిడెంట్ నాసర్ పుష్పోపహారం

కైరో, నవంబర్ 20

స్వదేశానికి తిరిగి వస్తూ ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణ కైరో విమానాశ్రయంలో దిగగానే ప్రెసిడెంట్ నాసర్ పంపిన ఒక పుష్ప గుచ్ఛం ఆయనకు అందచేయబడినది.

ప్రెసిడెంట్ నాసర్ పేరుగల కార్డుతో ఉన్న ఆ పుష్పగుచ్ఛాన్ని కైరో గవర్నర్ డాక్టర్ రాధాకృష్ణకు అందచేశారు.

పుష్పగుచ్ఛాన్ని అందుకుని, డాక్టర్ రాధాకృష్ణ, ప్రెసిడెంట్ నాసర్ యోగక్షేమాలు విచారించారు. ఆయనకు తమ శుభాకాంక్షలను అందచేయవలసిందిగా గవర్నరుడు కోరారు.

విశాఖపట్నం నౌకా స్థావరం

వైస్ అడ్మిరల్ కశారీ తనిఖీ

విశాఖపట్నం, నవంబరు 19

విశాఖపట్నం నౌకా స్థావరాన్ని తనిఖీ చేయడానికి నౌకా దళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ కశారీ నేడు ఇక్కడికి విచ్చేశారు. శ్రీమతి కశారీ, స్వకీయ సిబ్బంది వారితో ఉన్నారు. గత ఏప్రిల్‌లో నౌకా దళ ప్రధానాధికారిగా అధికారంస్వీకరించిన తరువాత ఆయన ఇక్కడికి రావడం ఇదే ప్రథమం.

శ్రీ కశారీ హిందూస్థాన్ నౌకా నిర్మాణ శాలను, ఇక్కడి బాలుర శిక్షణ స్థావరాన్ని తనిఖీ చేశారు. నవంబరు 23 న వారు ఇక్కడి నుండి మద్రాసు వెడుతారు.

బొంబాయి, నవంబర్ 20

బొంబాయి కస్టమ్స్ అధికారులు ఈరోజున ఒక వ్యక్తి వద్ద నుంచి 200 తులాల బంగారాన్ని వశపర్చుకొన్నారు.

పంజాబ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా దర్బార్ సింగ్ ఎన్నిక

పాటియాలా, నవంబర్ 20

పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా సర్దార్ దర్బార్ సింగ్ (ఎమ్. ఎల్. ఏ.) నేడు ఎన్నికైనారు. ఆయనతో పోటీ చేసి (పెప్సూ మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రిజ్‌భాన్ ఓడిపోయారు. ఉపాధ్యక్ష పదవికి శ్రీమతి రాజకుమారి సుమిత్రాదేవి పక్షగ్రీవంగా ఎన్నుకొన బడ్డారు.

న్యూఢిల్లీ, నవంబర్ 20

సుడాన్ కొత్త ప్రభుత్వాన్ని ఇథియోపియా గుర్తించినట్టు ఇక్కడ ఉన్న సుడాన్ రాయబార కార్యాలయం నేడు ప్రకటించినది.

FOR
FIRST CLASS DRY CLEANING
Remember
Fashions
ELECTRIC
DRY-CLEANERS

బెనారస్ యూనివర్శిటీ సమస్య:

రాజకీయవేత్తలు జోక్యం చేసుకోకుండా ఉంటే త్వరలో తెరువబడే అవకాశం

లోక్‌సభలో డాక్టర్ శ్రీమాలి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 20

బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం ఎప్పుడు తెరువబడుతుంది అని బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షుడు, లోక్‌సభ కాంగ్రెస్ సభ్యుడు అయిన శ్రీ గోవింద మాలవియా ప్రశ్నించగా శ్రీ శ్రీమాలి పై ప్రకటన చేయటం జరిగింది.

శ్రీ శ్రీమాలి ఇంకా ఇలా అన్నారు:

"విశ్వవిద్యాలయంలో జరిగిన కొన్ని సంఘటనల మూలంగా విశ్వవిద్యాలయాన్ని మూసివేయటానికి కార్యవర్గం నిర్ణయించుకున్నది. మరో గత్యంతరం లేక కార్యవర్గం ఈ విషాదకర నిర్ణయానికి రావలసి వచ్చింది. విశ్వ విద్యాలయాన్ని తెరవాలని ఇచటి సభ్యులెంతగా ఆతృత పడుతున్నారో అంతగాను కార్యవర్గం కూడా ఆతృతపడుతూనే ఉన్నది. విశ్వవిద్యాలయాన్ని తిరిగి ప్రారంభించటానికి మామూలు పరిస్థితులు రావాలని కార్యవర్గం చెబుతున్నది. మామూలు పరిస్థితులు రావాలంటే రాజకీయ నాయకులు విశ్వ విద్యాలయ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోకుండా దూరంగా ఉండటం ఇరగాలి."

విశ్వ విద్యాలయం మూసివేయటానికి దారి తీసిన సంఘటనలను గురించి శ్రీమాలి వివరిస్తున్నప్పుడు సభికులు ఆయన ప్రసంగానికి అడ్డు తగులుతూనే

(మిగతా 4వ పేజీలో)

మార్కెట్ కమిటీ

శ్రీ సత్యనారాయణ గుప్తచే సభ్యత్వం నిరాకరణ

సికిందరాబాద్, నవంబర్ 19

సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సభ్యుడు శ్రీ ఎస్. సత్యనారాయణ గుప్త కార్పొరేషన్ మార్కెట్ కమిటీ సభ్యత్వాన్ని నిరాకరించారు. కార్పొరేషన్ సర్వ సభ్య సమావేశం గుప్తగారిని మార్కెట్ కమిటీ సభ్యునిగా ఎన్నుకొన్నది. కాని తాను ఆ బాధ్యతను స్వీకరించజాలనని శ్రీ గుప్త మేయర్‌కు తెలియజేశారు.

బొంబాయి-మైసూర్ సరిహద్దు వివాదం

పంత్‌తో సంయుక్త మహారాష్ట్ర సమితి ఎం. పి. ల చర్చ

న్యూఢిల్లీ, నవంబర్ 20

సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన 23 మంది పార్లమెంటు సభ్యులు ఈరోజున దేశ వ్యవహారాల మంత్రి శ్రీ గోవిందవల్లభ్ పంత్‌ను కలుసుకొని బొంబాయి-మైసూర్ సరిహద్దు సమస్యను గురించి చర్చించారు.

ఈ వివాదాన్ని పరిష్కరించటంలో మరింత శ్రద్ధ వహించాలని వారు ఆయనను కోరినట్టు తెలుస్తున్నది. ఈ విషయంపై రాజీ పరిష్కారం కుదుర్చుకొనటానికి సమితి ఎం. పి. లు, మైసూరు ఎం. పి. లు సమావేశం జరపాలని వారు సూచించారట.

విళంబినామ సంవత్సరం

శుక్రవారం నవంబర్ 21,1958
కార్తీక శుద్ధ ఏకాదశి
ఏకాదశి పూర్తి
ఉభా తె॥ 4-18
వర్జ్యం మ॥ 12-39 మె॥ 2-23కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు
సంపాదక వర్గం 4808
మేనేజ్ మెంట్ 4905

శుక్రవారం, నవంబర్ 21, 1958

వైద్య సౌకర్యాలు

కాకినాడలో ప్రజల విరాళాలతో నిర్మింపబడిన తొలి వైద్య కళాశాలకు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేసారు. ప్రజల నుంచి 17 లక్షల రూపాయలు వసూలు చేసి నిర్మించిన ఈ కళాశాల పని చేయటం ప్రారంభించటంతో, రాష్ట్రంలో ఇప్పుడు వైద్య కళాశాలల సంఖ్య ఆరు వరకు పెరిగి, వైద్య వృత్తిని చేపట్టదలచిన విద్యార్థులకు వైద్యకళాశాలలో సీట్లుదొరకక పోవటం అన్న పరిస్థితి కొంత వరకు చక్కబడినది. ఈ విధంగా వైద్యకళాశాలలో సీట్లుకొరతను తొలగించటంలో తోడ్పడినందుకు కాకినాడ పుర ప్రముఖులు నిజంగా ఎంతైనా అభినందనీయులు.

అయితే, రాష్ట్రంలో ఆరవ కళాశాల అవతరించటంతో వైద్యులు కాదలచిన యువకులందరికి అట్టి అవకాశం లభించగలదని భావించటానికి వీలు లేదు. సీట్ల కొరతను పూర్తిగా తీర్చాలన్న మౌలికోద్దేశ్యాన్ని వైద్య కళాశాలలను ప్రారంభించక తప్పదు. రాష్ట్రంలో త్వరలోనే మరో రెండు వైద్య కళాశాలలు—తిరుపతిలో ఒకటి, వరంగల్ లో మరొకటి-స్థాపించ బడగలవని, అప్పుడు వైద్య విద్యా సౌకర్యాల విషయంలో ఆంధ్ర ప్రదేశ్ శక్తిగల రాష్ట్రాల కంటె అగ్రగామిగా ఉండగలదని ముఖ్య మంత్రి అన్నారు. ఇతర రాష్ట్రాలకంటె ముందంజ వేయటం హర్షదాయకమే అయినప్పటికీ, ఆ పని జరగటంతో ఇక బాధ్యత తీరిందని భావించటం పొరపాటే కాగలదు. అసలు సాధించ వలసిన లక్ష్యం రాష్ట్రంలో వైద్య సౌకర్యాల కొరతను తీర్చటం. ఈ విషయాన్ని విస్మరించటం తగదు. కాని నిజం చెప్పాలంటే, ఈ సమస్యను పరిష్కరించటంలో ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి చాలా లోపభూయిష్ఠంగా ఉన్నది.

వైద్య కళాశాలల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, తదనుగుణంగా గ్రామీణ ప్రాంతాలలో వైద్య సౌకర్యాలు పెరగటం లేదు. గ్రామీణ ప్రజలు ఇప్పటికీ చాలావరకు నాటు వైద్యుల మీదనే ఆధారపడవలసి వస్తున్నది. ఈ పరిస్థితికి రెండు కారణాలు ఉన్నవి. మెడికల్ డిగ్రీ పొందిన యువకులు పట్టణాల మోజులో పడి, పల్లె ప్రాంతాలకు వెళ్ళటం లేదు. ఒక వేళ వారిలో కొందరు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళినప్పటికీ వారు అందజేసే వైద్య సహాయం కేవలం పట్టణాలలో నివసిస్తున్న గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉండదు. ప్రజలకు అందుబాటులో లేని వైద్యం ఉన్నా ఒక్కటే, లేక పోయినా ఒకటే. ప్రభుత్వం ఆలోపతీ వైద్యమే సర్వోత్కృష్టమైనదని భావించి, దానిపై అతిగా ఆధారపడటం వల్ల కలుగుతున్నదీ అనర్థం. ఆలోపతీ అపరిమితమైన ఖర్చుతో కూడుకొన్నట్టి వైద్యం కనుక, ఆలోపతినే నమ్ముకుంటే, మన దేశంలో వైద్య సౌకర్యాల కొరతను తీర్చటం అన్న లక్ష్యాన్ని సాధించటానికి కొన్ని యుగాలు పడుతుంది. అందుచేత, ప్రభుత్వం ఈ సమస్యనూ పరిష్కరించాలంటే, మన దేశ ఆర్థిక పరిస్థితుల కనుగుణ్యమైన వైద్య విధానాలను ప్రోత్సహించక తప్పదు. ఆయుర్వేదం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కొంత శ్రద్ధ వహిస్తున్నప్పటికీ, హోమియోపతీని పూర్తిగా నిర్లక్ష్యం చేయటం జరుగుతున్నది. హోమియోపతీ చాలా ఉత్తమమైన వైద్య విధానమని, ఇది మన దేశానికి సర్వవిధాలా అనుకూలమైన వైద్యమని రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అంతటి వారు ప్రకటించి నప్పటికీ, మన రాష్ట్రంలో ఈ వైద్య విధానాన్ని ప్రోత్సహించటానికి ఒక హోమియోపతి కళాశాలను గాని, హోమియోపతి హాస్పటల్ నుగాని నెలకొల్పటానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొనక పోవటం విచారకరమైన విషయం. ఇకనైనా, రాష్ట్ర ప్రభుత్వం మన దేశ పరిస్థితుల దృష్ట్యా దేశీయ వైద్య విధానాలకు గల ప్రాధాన్యతను గుర్తించి వాటిని ప్రోత్సహించటానికి మరింత ఎక్కువగా పాటుపడగలదని ఆశిస్తున్నాం.

గోవధ నిషేధం

ప్రభుత్వానికి నగర సభ విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 19

గోహత్యను నిషేధిస్తే విట్లను, వచ్చే రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ఆమోదించాలని నగరంలో జరిగిన ఒక మహా సభ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

గోపాష్టమి ఉత్సవాల సందర్భాన ఒక గొప్ప సైకిల్ ఊరేగింపు, గోపాష్టమి ఉత్సవ నిర్వాహక సమితి అధ్యక్షుడైన శ్రీ ఎస్. వి. కొండపి అధ్యక్షతన జేమ్ బజార్ లోని సనాతన ధర్మశాలలో మహా సభ జరిగాయి. గోవధను నిషేధించడానికి వచ్చే అసెంబ్లీలో చట్టం చేయాలనే తీర్మానాన్ని శ్రీ ఎమ్. డి. వై. రామమూర్తి, శ్రీ లక్ష్మీనారాయణ శర్మ, పండిత నరేంద్రజీ, శ్రీ వెంకట్రావ్ దేశాయి, శ్రీ ధర్మేంద్రదేవ్ శర్మ, శ్రీ రామకృష్ణజీ ధూత్, శ్రీ ఎమ్. శంకర్ లాల్ సంఘీ, శ్రీ స్వామీ రామచంద్ర వీర్ గారలు బలపరిచారు.

కార్పొరేషన్‌కు తీర్మానం

సికింద్రాబాద్, నవంబర్ 19

రాష్ట్ర మంతటా గోహత్యను నిషేధిస్తూ శాసనం చేయటానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్న ఒక తీర్మానం సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వచ్చే సమావేశంలో చర్చకు వస్తుంది. శ్రీ మహమ్మద్ సిద్దీకి ఈ తీర్మానానికి నోటీసు ఇచ్చారు.

తీర్మానంలో ఇంకా ఇలా ఉంది: "పూర్వపు హైద్రాబాద్ రాష్ట్రంలో ఒక ఫర్మాన్ ద్వారా గోహత్య నిషేధించబడింది. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తూ నిషేధాన్ని అలాగే కొనసాగనివ్వాలని, మెజారిటీ ప్రజల కోరికను గౌరవించాలని ఈ కార్పొరేషన్ ప్రభుత్వాన్ని కోరుతున్నది.

కలకత్తా, నవంబరు 19.

ఆగ్నేయ రైల్వేమండలంలో భాయ్ హటాలా స్టేషను వద్ద నేటి ఉదయం రెండు గుర్రు, బ్రెయిన్‌లు ఢీకొని పట్టాలపై పోయే రైళ్ళకు సమీపంగా పడ్డాయి. ఒక గుడ్స్ ట్రయిన్ డ్రైవర్ మరణించాడు. ఇద్దరు ఫోర్ మన్‌లు గాయపడ్డారు.

కేంద్ర గిడ్డంగి కార్పొరేషన్ కృషి సమీక్ష

వార్షిక సమావేశంలో శ్రీ దాస్మే ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 20

ద్వితీయ ప్రణాళిక అంతమయేలోగా కేంద్ర, రాష్ట్ర గిడ్డంగి కార్పొరేషన్లు సుమారు 2 లక్షల టన్నుల ఫలసాయాన్ని నిల్వ చేయగల స్థితికి వస్తాయని ఆహార, వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి, కేంద్ర గిడ్డంగి కార్పొరేషను అధ్యక్షులు అయిన శ్రీ కె. ఆర్. దాస్మే న్యూఢిల్లీలో గత సోమవారంనాడు కార్పొరేషను వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ వెల్లడించారు. గత సంవత్సరంలో జరిగిన కృషిని ఆయన ప్రశంసించారు. వివిధ రాష్ట్రాలలో ఇంతవరకు 7 కేంద్రాలలో గిడ్డంగులు ఏర్పాటయినాయనీ, వీటిలో అధిక భాగం దాన్యాల ప్రాంతాలలోనే ఉన్నాయనీ, కాగా యిప్పుడు ఈ ప్రయోగాన్ని సార్వరాష్ట్రాలకు కూడా విస్తరించడం జరుగుతోందనీ, ఆయన అన్నారు.

గిడ్డంగుల పథకంలో రాష్ట్ర ప్రభుత్వాలు జూపుతున్న శ్రద్ధాసక్తులను గూర్చి పస్తావిస్తూ, ప్రభుత్వ దాన్య వ్యాపారం వల్ల మన గిడ్డంగులకు గిరాకీ పెరగ గలదన్నారు.

వాటా పెట్టుబడి

సమీక్షా సంవత్సరంలో కేంద్ర గిడ్డంగి కార్పొరేషన్ పని చేసింది ముఖ్యంగా 7 నెలలేనని, వాటా పెట్టుబడి క్రింద కోఆపరేటివ్ సొసైటీలు సంతృప్తికరంగా ధనం సమకూరుస్తున్నాయని అన్నారు. అందు వల్ల కోఆపరేటివ్ సొసైటీల వాటాలను ఇంగా పెంచాలనే ప్రతిపాదనను కార్పొరేషను తీవ్రంగా పరిశీలిస్తోందన్నారు. జీవిత భీమా కార్పొరేషనుతో జరిపిన రాయబారాలు ఫలించాయనీ, ఆ కార్పొరేషను, ఒకటి రెండు ఇతర ఇన్సురెన్సు కంపెనీలు అనేక వాటాలను కొన్నాయనీ, ఆయన వెల్లడించారు.

ఇతర వాటాదార్ల సంగతి ప్రస్తావిస్తు, షెడ్యూల్డు బ్యాంకులకు కార్పొరేషను చేసిన విజ్ఞప్తి సానుభూతితో పరిశీలించ బడుతోందన్నారు.

జాయింటు స్టాకు కంపెనీలు పరిగణన పొందిన సంస్థలు తగిన విధంగా పాల్గొనడం లేదు. వ్యవసాయ రంగంలోను, దేశ ఆర్థిక వ్యవస్థలోను గిడ్డంగులకు గల ప్రాముఖ్యాన్ని అవి సరిగా అవగతం చేసుకోక పోవడమే ఇందుకు కారణం.

శాస్త్రీయ పద్ధతులలో ధాన్యాన్ని నిల్వ చేయడం, గిడ్డంగి రసీదుల ద్వారా పరపతి సౌకర్యాలను కల్పించడం, వాణిజ్యం అభివృద్ధి కావడం ఇత్యాది మేళ్లనేకం గిడ్డంగుల వల్ల సమకూరుతాయి.

"నిరుడు వసూలు అయిన వాటా మూల ధనంలో సగానికి పైగా అంటే 8 లక్షలు రాష్ట్ర గిడ్డంగి కార్పొరేషన్ వాటా పెట్టుబడి కింద జమ కట్టబడింది. రాష్ట్రాలు కూడా ఈ పథకంలో సమాన భాగస్వాములు కాబట్టి ఇలా జరగడం సహజమే. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకంలో ఎంతో శ్రద్ధాసక్తులు చూపుతున్నాయి. వ్యవసాయ దారులలో వాటికి సంబంధం ఎక్కువ గనుక, గిడ్డంగులు సమర్థంగా పని చేయాలని అవి కోరుతున్నాయి."

స్వంత గిడ్డంగుల నిర్మాణాన్ని గూర్చి ప్రస్తావిస్తూ, ఆహారధాన్యాల నిల్వకే గాక, బెల్లసత్తి, చేరుశనగ, ఆవులు పళ్ళు, బంగాళాదుంపలు మొదలైనవాటి నిల్వకు గూడా తాము త్వరలో స్వంత గిడ్డంగులను నిర్మించగలమనీ, ఇంతవరకు తాము గిడ్డంగులను అద్దెకు తీసుకొనినిచోట్ల జరుపుకుంటున్నామనీ అన్నారు.

నిల్వఛార్జీలు

కేంద్ర, రాష్ట్ర కార్పొరేషన్లు కేంద్ర రాష్ట్ర ఆహార సిబిలు సప్లయిల డిపార్టుమెంటులతో సన్నిహిత సంబంధం ఏర్పాటు చేసుకోడానికి పూనుకున్నాయనీ, మొదట్లో నిల్వ ఛార్జీలు కొంచెం ఎక్కువగానే ఉండేవనీ, కాని దరిమిలాను 1958 ఫిబ్రవరిలో వాటిని తగ్గించడం అయిందనీ, అన్నారు. ఈ మార్పు నిల్వ చేసుకొనేవారందరికీ లాభదాయకంగా పరిణమించింది. ఫలసాయం నిల్వ చేసుకునేవారు బాంకింగు సంస్థల వద్ద నుంచి రుణం సంపాదించటంలో మొదట కొంచెం చిక్కుపడవలసి వచ్చింది, కాని యిప్పుడు ఆ చిక్కులు తొలగి రుణం తేలిగ్గా దొరుకుతోంది.

మన రసీదులు ఆధారంగా రుణం విరివిగా లభ్యం అవుతోంది కనుక అనేక మంది నిల్వ ఏజెంట్లు ఈ సౌకర్యాన్ని ప్రస్తుతం వినియోగించుకుంటున్నారనడంలో సందేహం లేదు. ప్రాథమిక ఉత్పత్తిదార్లకు కూడా ఈ పథకం వల్ల లాభం కల్గాలంటే, మార్కెటింగ్ సొసైటీల వనరులను అభివృద్ధి పరచ వలసి ఉంటుంది. అనుబంధ కోఆపరేటివ్ బ్యాంకులు, జిల్లాల్లో నివాసి శాఖలు సకాలంలో వాటికి సగినంత రుణం యివ్వాలి. స్టేట్ బ్యాంకు, షెడ్యూల్డు బ్యాంకులతో సంప్రదించి ఈ విషయమై తగు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది.

రష్యా సహాయంతో ఇన్సులిన్ ఫ్యాక్టరీ స్థాపన

లోక్‌సభలో శ్రీ షా వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 20

రష్యా సహాయంతో మన దేశంలోనే "ఇన్సులిన్" (అతిమూత్ర వ్యాధికి ఉపయోగించే మందు) తయారుచేయటానికి ప్రభుత్వం తలపెట్టినట్టు లోక్‌సభలో కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎమ్. ఎమ్. షా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

ఇన్సులిన్ ఉత్పత్తికి అవసరమైన ముడిసరంజామా - పశువుల గ్రంథులు - మన దేశంలో లభ్యమవుతుందని, ఆరోగ్య సూత్రాలను అనుసరించి నడిపించబడుతున్న కసాయి కొట్లనుంచి వానిని పొందవచ్చునని శ్రీ షా అన్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి సుమారు 2 కోట్ల రూపాయలు ఖర్చు కావచ్చునని ఆయన అన్నారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదంపై ఒమ్‌దుర్మాన్ రేడియో విమర్శ

జనరల్ అబూద్ జాతీయ వాదానికి నిదర్శనమని కైరో పర్గాల వ్యాఖ్య

కైరో, నవంబర్ 19

బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని తీవ్రంగా ఖండిస్తూ ఒమ్‌దుర్మాన్ రేడియో ఒక ప్రసారం చేయటంలో ఈ రోజున కైరోలో పెద్ద రాజకీయ సంచలనం బయల్దేరినది.

ఈ ప్రసారం వల్ల జనరల్ అబూద్ సంపూర్ణ జాతీయ వాది అని, ఐక్య అరబ్ రిపబ్లిక్‌తో స్నేహంగా ఉండటమే ఆయన అభిష్టమని స్పష్ట మవుతున్నదన్న విశ్వాసాన్ని కైరో అధికార వర్గాల వారు రహస్యంగా ప్రకటించటం పరిశీలకులు గమనించారు.

జనరల్ అబూద్ కేవలం సుడాన్ ప్రయోజనాలనే దృష్టిలో ఉంచుకొని పని చేస్తున్న సూచనలు కన్పించటం ఇక్కడి వర్గాల వారికి చాలా సంతృప్తి నిచ్చినది. దీని వల్ల పశ్చిమ రాజ్యాల పలుకుబడి నుంచి సుడాన్‌కు విముక్తి కల్గుతుందని వీరి అభిప్రాయం.

బ్రిటన్‌ను విమర్శిస్తూ చేసిన ప్రకటనను ఖండిస్తూ సుడాన్‌లో ప్రభుత్వాధికారులను సైన్యం ఎందుకు వశపరచుకున్నదో స్పష్టమవుతున్నదని మధ్య ప్రాచ్య వార్తా సంస్థ వ్యాఖ్యానించినది.

సైప్రస్‌లో ప్రముఖ ఇయోకా నాయకుని కాల్చివేత

నికోసియా, నవంబర్ 19

సైప్రస్ లోని ప్రముఖ ఇయోకా నాయకులలో ఒకడైన కిరువాకోస్ మట్సిస్‌ను బ్రిటిష్ రక్షణ దళాలు నేడు కాల్చి చంపివేశాయి.

తాను దాగి ఉన్న రహస్య స్థలాన్నుంచి బయటకు రావటానికి ఆయన నిరాకరించిన మీదట బ్రిటిష్ సైనికులు ఆయన రహస్య మందిరాన్ని రెండు నాటు బాంబులు వేసి ప్రేల్చి వేశారట.

సైప్రస్ ఇయోకా నాయకుడు కల్నల్ జార్జి జివాస్‌కు మట్సిస్ కుడి భుజంలాంటి వాడు. 32 సంవత్సరాల వయస్కుడైన ఈయన కోసం ఉత్తర సైప్రస్‌లో 17 రోజుల నుంచి అన్వేషణ జరుగుతున్నది.

భారత భూభాగంలోకి పాకిస్తానీల అక్రమ ప్రవేశం

కాపలా కేంద్రాల సంఖ్య హెచ్చించ బడినట్టు పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబర్ 19

పశ్చిమ్‌బ్ లు లేకుండా భారత భూభాగంలోకి వచ్చే పాకిస్తానీల ప్రవేశాన్ని అరికట్టడానికిగాను సరిహద్దు ప్రాంతాలలోని తనిఖీ స్థావరాల సంఖ్య పెంచబడినట్లు దేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ పండిట్ పంత్ ఈరోజు లోక్‌సభలో తెలియపరిచారు.

తనిఖీ స్థావరాలకు సంబంధించి పని చేస్తూ, సరిహద్దుప్రాంతాలలో తుణ్ణంగా పర్యటిస్తూ ఉండే మోటైల్ దళాలు కొన్ని ఏర్పాటు చేయబడినాయని కూడా పండిట్ పంత్ సభ్యులకు తెలుపటం జరిగింది.

అక్రమంగా భారత భూభాగంలోకి అడుగు పెట్టినవారిని గురించి అధికారులు వృష్టికి తీసుకురావటానికి సరిహద్దు ప్రాంతాలలోని ప్రజల సహకారం సేకరించబడుతున్నదని కూడా పండిట్ పంత్ అన్నారు.

ఆర్జెంటైనా ఉపాధ్యక్షుని రాజీనామా

బోనస్ అయిరీస్, నవంబరు 19

ఆర్జెంటైనా ఉపాధ్యక్షుడు అలెజాండ్రోడోమెజ్ అధ్యక్షుడు అర్టులో ఫ్రాండిజీని పదగొట్టటానికి కుట్ర జరిగినట్టు ఒక వార్తను పురస్కరించికొని గత వారం చెల్లరేగిన రాజకీయ దుమారం దృష్ట్యా నిన్నటి దినం రాజీనామా ఇచ్చారు.

కుట్ర వివరాలను బైట పెట్టటానికి డోమెజ్ అంగీకరించక పోవటంతో దానితో అతని కూడా భాగస్వామ్యం ఉన్నట్టు ఆరోపణలు వేయబడ్డాయి. వీని మీద అటువంటి కళంకం ఏదీ లేకుండా చేసుకోవటానికి ఈ రాజీనామా ఇచ్చినట్టు డోమెజ్ అన్నాడు. రాజీనామా లేఖ కాంగ్రెసు పరిశీలనలో ఉన్నది.

నూత్న సుడాన్ ప్రభుత్వానికి బ్రిటన్ పరిగణన

ఇథియోపియా కూడా గుర్తించినట్టు ఒమ్‌దుర్మాన్ రేడియో వెల్లడి

లండన్, నవంబర్ 19

నూత్న సుడాన్ ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించి నట్టు ఒమ్‌దుర్మాన్ రేడియో ఈరోజు రాత్రి ప్రకటించినది.

బ్రిటన్ రాయబారి సుడాన్ లో విదేశాంగ మంత్రిని కలుసుకొని సుడానీస్ రిపబ్లిక్ నూత్న ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించినట్టు తెలియజేశారని రేడియో తెలియజేసినది.

ఇథియోపియా కూడా నూత్నప్రభుత్వాన్ని గుర్తించి నట్టు రేడియో ప్రకటించినది.

ఒరిస్సా శాసన సభ రద్దయే పరిస్థితి ఏమీ లేదని

ముఖ్యమంత్రి ఉద్ఘాటన

భువనేశ్వర్, నవంబర్ 19

ఒరిస్సా శాసనసభ కాంగ్రెస్ పార్టీ ఛీఫ్‌విప్ పదవికి, ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్ష పదవికి శ్రీ బిశేన్ మిత్ర రాజీనామా నివ్వనున్నట్టు తనకు తెలియవచ్చినదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నేడు వి.టి.ఐ. విలేఖరితో అన్నారు.

శ్రీ మిత్రా రాజీనామా వల్ల రాజకీయంగా చెప్పదగిన మార్పేమీ సంభవించదని కూడా శ్రీ మెహతాబ్ తెలియ జరిచారు.

140 మంది సభ్యులు గల ఒరిస్సా అసెంబ్లీలో, అధికార వర్గాన్ని సమర్థించే వారు 72 మంది ఉన్నారు.

ఒరిస్సా శాసన సభ రద్దవుతుందన్న వదంతులను ఖండిస్తూ శ్రీ మెహతా ఇలా అన్నారు:

"శాసనసభలో అధిక సంఖ్యాకుల బలం ఉన్నంత కాలం కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంటుంది. ప్రస్తుతం శాసన సభను రద్దు చేయటమన్న ప్రసక్తే లేదు. ఏ సందర్భంలో అయినా రాజ్యాంగ విషయమైన ప్రతిష్టంభన సంభవించిన పక్షంలో దాని మూలంగా అసెంబ్లీని రద్దు చేయ వలసిన అవసరం కలిగిన పక్షంలో కొత్త ఎన్నికలు జరుపటానికి మేం ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నాము."

అస్సామ్‌లో నూనె శుద్ధి యంత్రాగారం

నిర్మాణానికి రుమేనియాతో ఒప్పందం

న్యూఢిల్లీ, నవంబర్ 19

అస్సామ్‌లో మొట్టమొదటి నూనె శుద్ధి యంత్రాగారాన్ని నిర్మించటానికిగాను (ప్రభుత్వ రంగంలో) దీర్ఘకాల ప్రాతిపదికపై 5,20,00,000 రూపాయల పరపతి సహాయాన్ని అందజేయటానికి రుమేనియా ప్రభుత్వం అంగీకరించినదని శ్రీ కె. డి. మాలవ్యా నేడు లోక్‌సభలో వెల్లడించారు.

దీనికి సంబంధించిన ఒడంబడికపై బుడాపెస్ట్‌లో గతనెల (శ్రీ మాలవ్యా అక్కడికి వెళ్ళినప్పుడు) ఉభయ ప్రభుత్వాల మధ్య సంతకాలు జరిగాయని ఆయన అన్నారు.

చౌక ప్రయాణ సౌకర్యాల వినియోగం

న్యూఢిల్లీ, నవంబరు 18

ఉద్యోగపు ఊరునుంచి 250 మైళ్ళ దూరానికిపైన స్వస్థలాలుగల కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కల్పించిన చవుక ప్రయాణ సౌకర్యాలను కిందటేడు అక్టోబరువరకూ 12,500మంది మూడు, నాల్గవ తరగతులు ఉద్యోగులు వినియోగించుకున్నారు. ఉచిత ప్రయాణ సౌకర్యాలు, ప్రయాణపు వారంట్ల సౌకర్యాలుగల రక్షణ, రైల్వే మంత్రిత్వ శాఖల ఉద్యోగులను పైవారిలో చేర్చలేదు.

ఒక సంవత్సరం సర్వీసు పూర్తి చేసిన కేంద్ర ప్రభుత్వోద్యోగులందరూ రెండు సంవత్సరాలు కొకసారి పెద్ద శలవుపై తమ కుటుంబాలతో సహా స్వస్థలాలకు వెళ్ళి రావడానికి ఈ సౌకర్యం కల్పించారు.

ఈ చవుక ప్రయాణపు పథకం 1956 అక్టోబరు 11 నుంచీ అమలులోకి వచ్చింది. రానూ పోనూ కూడా మొదటి 250 మైళ్ళకు అయ్యే చార్జీ ప్రభుత్వోద్యోగి పెట్టుకోవాలి. మిగిలిన దూరానికి అయ్యే చార్జీలో నూటికి 90 వంతులు ప్రభుత్వం భరిస్తుంది. మిగిలిన 10 వంతులూ ఉద్యోగే భరించాలి.

1958 జనవరి 1వ తేదీనుంచి నాల్గవ తరగతి సిబ్బందికి మరికొంత చవుకగా ప్రయాణం చేయడానికి సౌకర్యాలు కల్పించారు. ఉద్యోగపు ఊరు తన స్వస్థలంనుంచి 100 మైళ్ళు దూరం వుంటే, నాల్గవ తరగతి సిబ్బందీ శలవులో వెళ్ళినవుడు ప్రయాణపు చార్జీలో నూటికి 10 వంతును భరిస్తారు. నాల్గవ తరగతి సిబ్బందిలో హెచ్చుమంది స్వస్థలాలు తమ ఉద్యోగపు వూళ్ళకు 250 మైళ్ళ దూరంలోనే వున్నందువల్ల కనీస పరిమితిని తగ్గించారు.

కేంద్ర ప్రభుత్వం దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి తమ ఉద్యోగులను తీసుకోడానికి వీలు కల్పించడానికి ఈ పథకాన్ని రూపొందించారు. ఈ సౌకర్యాలు లేనప్పుడు తమ స్వస్థలాలకు అతి దూర ప్రాంతాలలో పనిచేసే ప్రభుత్వోద్యోగులు స్వంత ఊళ్ళకు వెళ్ళి రావాలంటే విపరీతమైన వ్యయప్రయాసలకు గురికావడమేగాక, దూర ప్రాంతాలవారు కేంద్ర ప్రభుత్వంలో ముఖ్యంగా తక్కువ జీతాల ఉద్యోగాలలో చేరడానికి వెనకాడేవారు.

కడప సెషన్స్ జడ్జి తీర్పు రద్దు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఉత్తరువు

హైద్రాబాద్, నవంబర్ 19

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు వారుకడప జిల్లా జడ్జీ నిర్ణయాన్ని రద్దుచేసి కడప మున్సిఫ్ మాజిస్ట్రేటు యెదుట శ్రీ డి. రామిరెడ్డిపై దాఖలు చేయబడిన ఫిర్యాదును ఉపసంహరించుకోవాలని ఉత్తరువు జారీచేశారు.

శ్రీ డి. రామిరెడ్డి రివిజన్ దరఖాస్తును న్యాయమూర్తి శ్రీ బాసిరెడ్డి అంగీకరించారు. నందలూరు ఫస్ట్‌క్లాస్ మాజిస్ట్రేటు నిర్ణయాలనుసమర్థించారు. ఈ వ్యవహారం నందలూరు ఫస్ట్‌క్లాస్ మాజిస్ట్రేటుకోర్టులోనే ప్రారంభమైంది.

దేవాలయ భూమిపై యేర్పడిన ఒక తగాదాలో డి. రామసుబ్బమ్మ అనే అమె,ఇంకా 18 మంది తనపై చేయి చేసుకున్నారని శ్రీ డి. రామిరెడ్డి ఫస్ట్‌క్లాసుమాజిస్ట్రేటుకోర్టులో ఫిర్యాదు చేశాడు. 14 మంది ముద్దాయీలను ఫస్ట్ క్లాసు మాజిస్ట్రేటు విడుదల చేశాడు. ఐనప్పటికి తప్పుడు ఫిర్యాదు చేసినందుకు, తప్పుడు సాక్ష్యం ఇచ్చినందుకు డి. రామిరెడ్డిని ఐ. పి. సి. 193,211 సెక్షన్ల క్రింద ప్రాసిక్యూట్ చేయడానికి అనుమతి యివ్వాలని డి. వెంకట సుబ్బమ్మ పెట్టుకొన్న దరఖాస్తును ఫస్టు క్లాస్ మాజిస్ట్రేటు కొట్టి వేశాడు.

అపీలులో కడప సెషన్సు జడ్జి మాజిస్ట్రేటు తీర్పును రద్దు చేసి కడప ఫస్టు క్లాస్ మాజిస్ట్రేటు కోర్టులో డి. రామిరెడ్డిని ఐ. పి. సి. 193, 211 సెక్షన్ల క్రింద ప్రాసిక్యూట్ చేయడానికి శ్రీమతి వెంకట సుబ్బమ్మకు అనుమతి ఇచ్చాడు.

ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టులో న్యాయమూర్తి జానిరెడ్డి గారు సెషన్సు జడ్జి తీర్పును రద్దు చేసి, కడప ఫస్టు క్లాస్ మాజిస్ట్రేటు యెదుట డి. రామిరెడ్డిపై దాఖలు చేసిన ఫిర్యాదును ఉపసంహరించు కోవాలని ఉత్తరువు చేశారు.

రాజమండ్రి కొగితం మిల్లు పనివారల కోర్కెలు

రాజమండ్రి, నవంబరు 20

ఆంధ్రా కొగితపు మిల్లు కార్మికులను నిర్బంధ జీవిత భీమా పద్ధతిని, ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని వర్తింపజేయాలని మిల్లు కార్మిక యూనియన్ కార్యవర్గం ప్రభుత్వంవారికి విజ్ఞప్తి చేసింది.

కొగితం మిల్లు ప్రాంతంలో ఖాళీగా ఉన్న స్థలాన్ని గృహ నిర్మాణానికిగాను ఉచితంగా కార్మికులకు ఇవ్వాలని శ్రీ కలబురగి రామారావు అధ్యక్షతన నవంబరు 17వ తేదీన సమావేశమైన కార్యవర్గం కొగితంమిల్లు మేనేజ్ మెంటువారిని కోరింది.

వృత్తి కళాశాలల స్థాపన

కొత్తవాటిని కొంతకాలం ఆపటం మంచిదని ముఖ్యమంత్రి ఉద్ఘాటన

హైదరాబాద్, నవంబరు 19

అభివృద్ధి పథకాలను సంపూర్ణంగా అమలుపరచటానికి మరికొన్ని పన్నులు భరించటానికి సిద్ధపడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు ఊరూజన ప్రజలకొక విజ్ఞప్తి చేశారు.

గుంటూరు వైద్య కళాశాల విద్యార్థుల నూత్న వసతిగృహాలకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ సంజీవరెడ్డిగారు, రాష్ట్రంలో సహజ సంపద అమితంగా ఉన్నదని, రాష్ట్రానికి మంచి భవిష్యత్తు కూడా కనిపిస్తున్నదని అన్నారు.

వైద్య వసతిగృహం నిర్మాణానికి 4.5 లక్షల రూపాయలు ఖర్చయినట్టు తెలుస్తున్నది.

భవనాలకు ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు:

"అభివృద్ధి పథకాలను సంపూర్ణంగా అమలుపరచటానికిగాను ప్రజలు కొన్ని కొత్త పన్నులు చెల్లించటానికి సిద్ధపడి ఉండాలి. తిరిగి నేను ముఖ్య మంత్రిగా ఎన్నుకోబడక పోతానేమోనన్న భయంతో పన్నులు విధించడానికి నేను వెనుకాడను. ఎలాగో అలా పదవిని పట్టుకుని ప్రాకులాడే తత్వం నాకు లేదు.

అనంతరం శ్రీ సంజీవరెడ్డి గారు ఇంత వరకు ఆంధ్ర ప్రదేశ్ సాధించిన అభివృద్ధిని గురించి మాట్లాడుతూ, మన రాష్ట్రం ఏవిషయం లోను కూడా ఇతర రాష్ట్రాలకు తీసి పోదన్నారు. ప్రత్యేకించి ఆహారోత్పత్తి లోను, సమాజాభివృద్ధి లోను మన రాష్ట్రానిదే అగ్రస్థానం మని కూడా ఆయన తెలియ జరిచారు.

"ఇంతకు పూర్వం ప్రభుత్వం ముఖ్యంగా చేసినవి తప్ప మరే ఇతర వృత్తి కళాశాలలు మరి కొన్ని సంవత్సరాల వరకు ప్రారంభింప బడరాదని నేను తలుస్తున్నాను. వీటికి కావలసిన వంగు లన్నీ ఏర్పాటు చేయటానికే నేను ప్రస్తుతం సంకల్పించు కున్నాను. తగిన భవనాలు, వాటికి కావలసిన పరికరాలు, సమర్థులైన ఆచార్య వర్గం లేకుండా విద్యా, వృత్తి సంస్థలను ప్రారంభించినందు వల్ల ప్రయోజనం లేదన్నదే నా అభిప్రాయం." అని కూడా శ్రీ సంజీవ రెడ్డి గారు ఈ సందర్భంలో అన్నారు.

ఉస్మానియా విద్యార్థుల సమ్మేళనం

హైదరాబాదు, నవంబరు 19

ఉస్మానియా విశ్వ విద్యాలయ విద్యార్థుల సమ్మేళనం మహిళా కళాశాల ఆవరణలో నవంబర్ 29,30 తేదీలలో జరుగనున్నది.

సాంఘిక, సాంస్కృతికాభివృద్ధిలో విద్యార్థుల పాత్ర నిర్ణయ

ఆయుర్వేద మహా మండలి 27 వ సమ్మేళనం

విజయవాడ, నవంబర్ 16

ఆంధ్ర ప్రదేశ్ ఆయుర్వేద మహా మండలి 27 వ మహా సమ్మేళనం నేడు ఉదయం శ్రీ మల్లెల శోభనాచల చక్రవర్తి అధ్యక్షతన కన్యాకాపరమేశ్వరి త్రంలో ప్రారంభమైనది. రాష్ట్రం నలుమూలల నుండి 500 మందిదాకా ప్రతినిధులు సభలో పాల్గొన్నారు ఇందులో కొందరు స్త్రీవైద్యులుకూడా ఉన్నారు. అహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ మరుపిళ్ళ చిట్టి, ఎం. ఎల్. ఎ., సభికులకు స్వాగతం చెప్పారు. కవిరాజు మోహన్ నివేదిక చదివిన పిదప శ్రీ మల్లెల శోభనాచల చక్రవర్తి ఇలా ఉపన్యసించారు.

సాయంత్రం వైజ్ఞానిక సభ శ్రీ ఆచంట లక్ష్మీపతి అధ్యక్షతన ప్రారంభమైనది. శ్రీ తి.పా. రామానుజస్వామి "వైజ్ఞానికసభ" ప్రారంభించారు.

తర్వాత వల్లూరి సుబ్బారావు "వైద్యుడు పైద్యము" అనే విషయం మీద ప్రసంగించారు.

ఉజ్జయిని, నవంబర్ 18

నవంబర్ 20 వ తేదీనుంచి ఇక్కడ జరగనున్న కాళీదాస జయంతి ఉత్సవాల సన్నాహాలను ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కైలాసనాథ్ కట్జూ నేడు పరిశీలించారు.

దేశీయ వైద్య సమ్మేళనం

దేశీయ వైద్య బోర్డుల మండలుల నాల్గవ అఖిలభారత సమ్మేళనం డిసెంబర్ 19వ తేదీనాడు కలకత్తాలో ప్రారంభమవుతుంది. ఈ సమ్మేళనం మూడు రోజులు సాగుతుంది.

ఆంధ్రప్రదేశ్ దేశీయ వైద్య బోర్డు అధ్యక్షుడు డాక్టర్ ఆచంట లక్ష్మీపతి సమ్మేళనానికి అధ్యక్షత వహిస్తారు.

న్యూయార్కు, నవంబర్ 19

లెబనాన్‌లో ఐక్యరాజ్య సమితి పరిశీలక దళ సభ్యులు అక్కడ తమ పని ముగియటం వల్ల, ఆ దళాన్ని ఇక ఉపసంహరించ వచ్చునని సిఫార్సు చేసినట్టు నేడిచ్చట ప్రకటించ బడినది.

గోవధ నిషేధం

సిరిసిల్ల ప్రజల విజ్ఞప్తి

సిరిసిల్ల, నవంబరు 15

గోహత్యా నిరోధ సమితి అధ్వర్యాన గ్రామ పెద్దల సమావేశం శ్రీ కె. భూమయ్య గారి భవనంలో గత 15 వ తేదీన జరిగింది. శ్రీ రేవా కోటేశ్వర రావు గారు సమితి కృషిని వివరించి చెప్పారు. తరువాత సిరిసిల్లలో గోపాష్టమి ఉత్సవాలను తగురీతిగా జరపడానికి పది మంది పెద్దలతో కూడిన ఒక కార్యవర్గం యేర్పరచ బడింది. వచ్చే రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం గోహత్యను నిషేధించే చట్టం చేసి గోసంవర్ధన జరపాలని సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు.

జోగిపేటలో గోసంవర్ధన సభ

జోగిపేట, నవంబరు 19

జోగిపేటలో గత ఆదివారం నాడు తాంగోలు తానిల్దారు అధ్యక్షతన గోసంవర్ధన సభ జరిగినది.

జిల్లా పెటకనిరీ సర్జను, తాలుకా పశువైద్యులు మంచిఆవులు, ఎద్దులుగొఱ్ఱెలను పరిశీలించి పారితోషికములను ఇచ్చారు

శ్రీ రాంనారాయణ గణపతులాలు సేటు గ్రామం లోని దుకాణదారులనుండి 50 రూపాయలు చందా వసూలు చేసి సహాయ పడినారు.

శ్రీ సంగమేశ్వర సంగ్యం కవి ప్రసంగిస్తూ గోరక్షణ దేశ ఆర్థిక అభివృద్ధికి ఉన్నతికి అనివార్య మని అన్నారు. శాసన సభ్యులు శ్రీ బస్వ మాణయ్య అడవులలో గొఱ్ఱెల నిషేధమును తొలగించాలని, గోరక్షణ కేంద్రములు నెలకొల్పాలని, రైతులకు అంబోతులను సరఫరా చేయాలని గోవధ నిషేధం చాలని ప్రసంగించారు.

సుర్దేపల్లిలో ప్రసూతి కేంద్ర స్థాపన

ఆదర్శ గ్రామ ప్రజలకు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఉద్బోధ

ఖమ్మం, నవంబరు 19

రాష్ట్ర అసెంబ్లీ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు ఖమ్మం జిల్లాలో ఆదర్శ గ్రామమైన సూర్దేపల్లిలో ఒక ప్రసూతి చికిత్సా కేంద్రాన్ని ప్రారంభించారు. సాంఘిక సంక్షేమ విస్తరణ ప్రాజెక్టు అధ్యక్షురాలు శ్రీమతి లీలావతి నారాయణరావ్ అగ్రాసనాధివత్యం వహించారు. స్థానిక మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి నరసింహారావు సభికులకు స్వాగత మిస్తూ మండలి కార్యకలాపాలను వివరించారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు సభ్యురాలు గూడ ఐన శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు ప్రసూతి కేంద్రాన్ని ప్రారంభిస్తూ కలిసి కట్టుగా ఉండి అభివృద్ధి ఆహోరోత్పత్తి మొదలైన నిర్మాణ కార్యక్రమాలలో ఉత్సాహం చూపుతున్నందుకు సుర్దేపల్లి ప్రజలను అభినందించారు. ఇట్టి ఉత్తమ గుణాలు గ్రామస్థులకు ఉండడం వల్లనే ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంచుకోడమైనది. గ్రామాల్లో కక్షలు ఉన్నట్లయితే ప్రముఖ గ్రామస్థులిద్దరు పరస్పర వైర భావంతో స్వార్థ ప్రయోజనాల కోసం ఈ కక్షలను ప్రోత్సహించేటట్లయితే దేశం అభివృద్ధి కాదు. ఇట్టి కక్షలున్న గ్రామాల్లో నిర్మాణాత్మకమైన కార్యకలాపాలు చేపట్ట వలసిన అవశ్యకతను ప్రజలకు సచ్చజెప్పడం అసాధ్యం అని అన్నారు.

ఆదర్శగ్రామమైన సూర్దేపల్లి జనాభా ఒక వేయి కంటె గూడా తక్కువే. ఈ గ్రామస్థులు ఇదివరకే అనేక ఘన కార్యాలు సాధించారు. స్థానికాభివృద్ధి పనుల కార్యక్రమాన్ని అనుసరించి అందమైన ఒక పాఠశాలా భవనం గ్రామంలో నిర్మించ బడింది. గ్రామంలో సహకార సంఘాలు ఉన్నవి. జపాన్ వరి సాగు పద్ధతి క్రింద సాగు చేయబడుతున్న భూమి పెంచింది. ఈ వ్యవసాయ పద్ధతి విస్తరణకు మహిళలు గూడా దోహదం యిస్తున్నారు. గ్రామ మహిళలు స్థానిక మహిళా మండలి మార్గదర్శకత్వాన నూలు వడకడం, గుట్టు పని, బుర్రేదారీ పని మొదలైన చేతి పనులను స్థాపించడంలో చాలా ముందుకు వెళ్ళారు. వయోజనులకు విద్య నేర్పేకృషి జయప్రదమవుతున్నది. చాలామంది పురుషులు, స్త్రీలు రాత్రి పాఠశాలలలో విద్య నేర్చుకుంటున్నారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఈ కేంద్రంలో ఒక మంత్రసానిని నియమించారని శ్రీమతి లక్ష్మీకాంతమ్మగారు తెలిపారు. శిశువుల ఆరోగ్యసంక్షేమాల విషయమై శ్రద్ధ వహించడం అత్యవసరమని శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ఉద్బోధిస్తూ సుశిక్షితురాలైన ఈమంత్రసాని సేవను వినియోగించుకోవాలని మహిళలను కోరారు.

గ్రామంలో గ్రామసేవికా కేంద్రం గూడా యేర్పడుతుంది. ఈ కేంద్రంలో బాల్వాడీ కార్యక్రమం సాగించబడుతుంది.

మహిళా జనోద్ధారణకు, శిశుసంక్షేమానికి శ్రద్ధాసక్తులతో కృషిచేస్తున్న శ్రీమతి లీలావతి, ఆమె భర్త శ్రీ నారాయణరావుగారిని లక్ష్మీకాంతమ్మగారు అభినందించారు. జిల్లా ప్లానింగ్ కమిటీ సూర్దేపల్లికి మూడు మైళ్ళ రోడ్డునుగూడా మంజూరుచేశారనిగూడా ఆమె వెల్లడించింది.

ఉత్సాహంతో పనిచేసే నాయకులు శ్రీ ఆర్. నరసింహారావుగారుగూడా ప్రసంగించారు. ఈ కేంద్రానికి సహాయం చేస్తామని కార్మిక తరగతి స్త్రీలు ఇదివరకే వాగ్దానం చేశారని ఆమె అన్నది.

బి. డి. ఓ. శ్రీ రత్నాకర్, శ్రీ పి. సత్యనారాయణ, శ్రీ నారాయణరావుగారలుగూడా ప్రసంగించారు.

స్థానిక మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి నరసింహారావు వందనాలు సమర్పించారు. స్థానిక బాలబాలికలు సంగీత ప్రదర్శన చేశారు. సామాజికాభివృద్ధికి సంబంధించిన పాటలు పాడారు.

జంటు నగరాల వ్యాయామ సమ్మేళనం

హైదరాబాద్, నవంబర్ 19

శ్రీ హనుమాన్ వ్యాయామశాల వారు ఈ నెల 22, 23 తేదీలలో జంటనగరాల ద్వితీయ వార్షిక వ్యాయామ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నారు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ మొదటిరోజు సమావేశానికి, రాష్ట్ర సహకార మంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ రెండవరోజు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ములకనూరులో ఆయుర్వేద వైద్య సంఘ స్థాపన

ములకనూరు, నవంబరు 18

నవంబరు 6వ తేదీన డాక్టర్ పి. నాగేశ్వర్ రావుగారి అధ్యక్షతన జరిగిన ములకనూరు ఆయుర్వేద వైద్యులుల ఆయుర్వేద సంఘం స్థాపించబడింది. 35 మంది సభ్యులు హాజరైనారు. డాక్టర్ ఎ. నర్సింహజీగారు సభను ప్రారంభిస్తూ ఆయుర్వేదం ప్రాచీన కాలంనుంచీ గ్రామములలో ఆరోగ్యాభివృద్ధికి కృషిచేస్తున్నదనీ, ఇట్టి వైద్యాన్ని ప్రభుత్వం గుర్తించి దానిని నూతన పద్ధతులలో అభివృద్ధి చేయడానికి గ్రామ వైద్యులకు తగు సలహాయివ్వాలని, ప్రయత్నం చేయాలని అన్నారు. శ్రీ మల్లెపూడి నారాయణస్వామిగారు, శ్రీ హస్తాలయ్యగారు ఆయుర్వేద వైద్యాన్ని గురించి మాట్లాడారు.

వైద్య శ్రీ శిలగాని బచ్చయ్యగారు మాట్లాడుతూ ఇలా అన్నారు. "ఈ ప్రాంతంలో ఇంతవరకు వైద్య సంఘం లేదు. ఇప్పుడు ఈ సంఘాన్ని స్థాపించడం ఎంతయినా సంతోషం కలిగిస్తున్నది. ఈ సంఘం ఆయుర్వేదాభివృద్ధికి దోహదమిస్తుందని విశ్వసిస్తున్నాను"

తరువాత కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. శ్రీ వైద్యబొగల సందయ్యగారు అధ్యక్షులుగానూ, డాక్టర్ ఎ. నర్సింహజీరావు ఉపాధ్యక్షులుగానూ, శ్రీ వైద్య గజవెల్లి లింగయ్యగారు కోశాధిపతిగానూ, శ్రీ నాగేశ్వరరావు కార్యదర్శిగానూ, పెలుదండి రాజన కాళిగారు సహాయ కార్యదర్శిగానూ ఎన్నికైనారు. అనుగుణంతో కూడిన కార్యవర్గంగూడా ఎన్నికైంది.

ఈ సంఘంపేరు "ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద సంఘం వైద్యరాజాబాద్ శాఖకు అనుబంధ సంస్థ ఐన హుజూరాబాదు తాలూకా సంఘం" అని నిర్ణయించబడింది. కొంతకాలం ఈ సంఘ కార్యాలయం ములకనూరు గ్రామంలో ఉండవలెననిగూడా నిర్ణయించడమైనది.

జోగిపేటలో స్కూలుభవనం విస్తరణకు విరాళం

జోగిపేట, నవంబర్ 19

జోగిపేటలో ఉదయం ప్రభాతభేరి జరుపబడినది. హరిజన వీధిలోని బాలబాలికలకు పాలు సరఫరా చేయటం జరిగినది. మధ్యాహ్నం ఆటలపోటీలు, బహిరంగసభ జరిగినవి. స్థానిక వర్తక సంఘంవారు బాలుర ఉన్నత పాఠశాల భవనాన్ని విస్తరించటానికి 8 గజాల పొడవు, 5 గజాల వెడల్పుగల్గిన ఒకటిన్ షెడ్ నిర్మించటానికి 900 రూపాయలు వాగ్దానం చేశారు. ఈ నిర్మాణాన్ని స్థానిక శాసనసభ్యులు శ్రీ బస్వమాణయ్యగారు నిర్వహించాలని తీర్మానించారు

వెంకటాపురంలో స్కౌటు బాలుర క్యాంపు

మెదక్, నవంబరు 17

వెంకటపురం గ్రామంలో ఈ నెల 8వ తేదీ నాడు శ్రీ వీర్ బసప్పగారి అధ్యక్షతన స్కౌట్ ఉద్యమమును వివరిస్తూ పాటలు, హాస్య ప్రదర్శనలు, బుర్రకథలు, నృత్య ప్రదర్శనలు జరుపబడినవి. శ్రీ అనంతరెడ్డి, శ్రీ రామారావు, శ్రీ మల్లారెడ్డి పట్వారి స్కౌటు పిల్లలకు సహాయం చేశారు. అధ్యక్షులవారు బహుమతులు పంచిపెట్టారు. ఆదివారము భోజనాంతరము క్యాంపు ముగిసినది.

ఇల్లందలో గోహత్యానిరోధక సమితి స్థాపన

ఇల్లంద, నవంబరు 19

ఆంధ్రప్రదేశ్ గోహత్యా నిరోధక సమితి ఆధ్వర్యంలో నవంబర్ 17 వ తేదీన ఇల్లంద గ్రామంలో శ్రీ తాండ్ర పెద్దయ్య అధ్యక్షతన బహిరంగసభ జరుపబడింది. వరంగల్ జిల్లా గోహత్యా నిరోధక సమితి కార్యదర్శి శ్రీ ముదిగొండ రామలింగం గోహత్యా నిరోధావశ్యకతను వివరించారు. గోహత్యనునిషేధించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఈ ప్రతిదారితో గోహత్యా నిరోధ సమితి ఏర్పాటు చేయడమైనది.

అధ్యక్షులు : తాండ్ర పెద్దయ్య, ఉపాధ్యక్షులు: గుండా రాజన్న, కార్యదర్శి: మూల వీరస్వామి, ఈగ శ్రీరాములు, బి. మల్లయ్య, వేముల నారాయణ, తక్కళ్ళపెల్లి స్వామి రావు, ఈగ శ్రీహరి, నల్లబెల్లి యాదగిరి సభ్యులు.

తర్వాత గ్రామ యువకబృందంవారి వైజ్ఞానిక ప్రదర్శనం జరిగినది.

ఆకాశవాణి

శనివారం, నవంబర్ 22, 1958

హైదరాబాద్

ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 హైదరాబాద్ బి వలె 7-45 కర్ణాటక సంగీత శిక్షణ (జూనియర్లకు) 8-00 హైదరాబాద్ బి వలె 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ బి వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాద్ బి వలె 1-30 యశోదాబాయ్ 1-50 హైదరాబాద్ బి వలె 2-00 సితార్: నిలయ విద్వాంసుడు 2-10 ఉర్దూలో వార్తలు 2-20 యశోదాబాయ్ 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 హైదరాబాద్ బి వలె 6-15 నగరవాణి 7-00 హైదరాబాదు బి వలె 7-15 ఉర్దూలో ప్రత్యేక కార్యక్రమము 7-30 హైదరాబాద్ బి వలె 7-45 ప్రసంగము (ఉర్దూ) 8-15 హైదరాబాద్ బి వలె 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామ సంగీతము 8-45 చిత్రజగత్ 9-00 హైదరాబాద్ బి వలె 9-15 ఉర్దూలో వార్తలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీటర్లు (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-00 తెలుగున వార్తలు 7-15 అల్లు సత్యవతి: వయొలిన్ 7-45 హైదరాబాదు ఎ వలె 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హైదరాబాద్ ఎ వలె 8-30 బాలానందం, పట్టాలుతప్పిన రైలు యాత్ర : నాటిక 9-00 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 వి. బాలసుబ్రహ్మణ్య భాగవతర్ 1-00 వనితావాణి 1-30 హైదరాబాద్ ఎ వలె 1-50 తెలుగున వార్తలు 2-00 బొమ్మరిల్లు 3-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, తెలుగు జాట, చిన్న పరిశ్రమలు, ప్రసంగము: అక్కలకోటయ్య ప్రకటనలు, ధరలు వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము మధ్రిదెట్టుక్రిందలో కాశీరామాయణం 7-30 నా వృత్తి నాకుప్రియము (ప్రసంగము) 7-40 విరామ సంగీతము 7-45 చిత్ర సీమ 8-00 జాతీయాభివృద్ధి కార్యక్రమము 8-15 ఆంధ్రదేశపు జానపదగీతాలు 8-30 హైదరాబాద్ ఎ వలె 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 "హాస్యవల్లరి" 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతోదయం 6-35 ప్రసారగీతి 6-40 భక్తిరంజని: వెంకటాద్రి స్వామి కీర్తనలు 7-00 తెలుగున వార్తలు 7-15 అల్లు సత్యవతి: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వనితావాణి 1-30 శాస్త్రీయ సంగీత్ 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు 2-00 బొమ్మరిల్లు 3-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము. ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 నా వృత్తి నాకు ప్రియము (ప్రసంగము) 7-40 ఎ. ఐ. ఆర్. వాద్యబృందం 7-50 వార్తా ప్రదర్శిని 8-00 ప్రకటింపబడును 8-30 రేడియో వార్తావాహిని 8-40 అల్లు సత్యవతి: వయొలిన్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 హాస్యవల్లరి 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

న్యూఢిల్లీ, నవంబర్ 19

కాంబోడియాకు చైనా ఒక రేడియో స్టేషన్‌కు కాలసిన సామగ్రిని బహూకరించినది. ఈ సామగ్రితో నెలకొల్పబడనున్న రేడియో స్టేషన్‌కు నోమ్‌పెన్‌లో నిన్న శంకు స్థాపన జరిగినది.

భారత పౌరుల అపహరణ

బెంగాలు సరిహద్దులో పాక్ దళాల దురాగతం

కలకత్తా, నవంబర్ 19

పశ్చిమ బెంగాల్‌లోని నాడియా సమీపంలో ఉన్న భారత-పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతం నుంచి పాకిస్తాన్ సైనిక దళాలకు చెందిన వారు గత శుక్రవారం నాడు 21 మంది భారతీయ పౌరులను ఎత్తుకు పోయినారని, వారి వేల రూపాయల విలువగల జనపనారతో నిండి ఉన్న 3 దేశవాళీ పడవలను అపహరించారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యాలయానికి ఈ రోజున వార్తలు వచ్చినాయి.

అపహరింపబడిన భారతీయులు ముర్షీదాబాద్ నుంచి నాడియా కు గంగానది మీద పడవల్లో వెడుతూ ఉండగా పాకిస్తాన్ సైనికులు వారిని అటకాయించటం జరిగింది.

అపహరింపబడిన వారిని వెంటనే విడుదల చేయ వలసిందిగా కోరుతూ, నాడియా జిల్లా మేజిస్ట్రేట్ కూర్పు పాకిస్తాన్ లోని జిల్లా మేజిస్ట్రేట్‌కు పాక్ సైనికుల చర్య పట్ల తన నిరసనను తెలుపుకున్నాడు.

బెంగుళూరు, నవంబరు 19

ఖాల్కీ న్యాయ వాది శ్రీ కేశవ రావు నిట్టూర్ కర్ మైసూర్ ఎగువ సభ డిప్యూటీ చైర్మన్‌గా ఈ రోజున ఎన్నుకోబడినారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

హైదరాబాద్

ఉస్మాన్‌గంజ్, ఫోన్: 4255

గురువారం, 20-11-58

సన్న బియ్యం	65-0-0 74-0-0
దొడ్డు బియ్యం.	51-0-0 52-0-0
బియ్యం అక్కుల్లు	53-0-0 61-0-0
19 నెం. బియ్యం	52-8-0 55-0-0
గొట్టె బియ్యము	47-0-0 48-0-0
24 నెం. బియ్యం	67-0-0 69-0-0
కుసుమబియ్యం	62-0-0 62-8-0
ఢిల్లీ భోగాలు	65-0-0 66-0-0
కె. 12 బియ్యం	65-0-0 65-8-0
తెల్ల జొన్నలు	39-0-0 43-0-0
చట్టి ,,	38-0-0 40-0-0
పచ్చ ,,	34-0-0 —
పసుపు	44-0-0 62-4-0
పెసలు	55-0-0 64-0-0
మినుములు	52-4-0 53-10-0
శనగలు	59-0-0 60-0-0
తెల్లము	33-0-0 37-0-0
యస్. కె. కె.	66-0-0 67-0-0
మిర్చి	96-0-0 185-0-0
చింతపండు	62-8-0 68-0-0
ఉల్లిగడ్డ	12-0-0 23-12-0
గోధుమలు	76-0-0 80-0-0
కుసుమలు	48-0-0 51-0-0
నువ్వులు	99-0-0 105-0-0
ఇలాతిపలుకు పె॥	83-0-0 83-0-0
ఆముదాలు	59-8-0 —
పత్తి గింజలు	43-9-0 —
నూనె 12 శేర్లు	16-3-0 —
కందిపప్పు పె॥	93-0-0 94-0-0
కందిపప్పు చి॥	80-0-0 89-0-0
మిరపపప్పు	70-0-0 71-0-0
పెసరపప్పు	88-0-0 89-0-0
శనగపప్పు	70-0-0 73-0-0
ధనియాలు	41-4-0 53-2-0
యిలాతికాయ	56-0-0 60-0-0

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి, బంగారం నగల వర్తకులు

సిద్ధిఅంబర్ బజార్, హైదరాబాద్-వ.

తేజాపు బంగారం	113-00
కిసాన్‌మార్క్ బిల్లలు	113-50
వెండి తు॥ 100 కి.	186-00
వెండి తు॥ 1 కి	1-89
నవరసు	73-00

గృహ నిర్మాణం కార్యక్రమం

వరంగల్లు జిల్లాకు కేటాయించిన మొత్తం అత్యల్పమని విమర్శ

వరంగల్, నవంబరు 19

వరంగల్ జిల్లా ద్వితీయ మహాసభ ఈనెల 15, 16, 17 తేదీలలో హనుమకొండలోని బాలబాలికల సాధికోన్నత పాఠశాల ఆడిటోరియంలో జరిగినది. జిల్లా కలెక్టర్ జనాబ్ మొజాసిన్-ఎన్ షరీఫ్ సమావేశాలను ప్రారంభించారు. ఈ సమావేశంలో 200 మంది అధికారులు జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఎగువ, దిగువ శాసనసభ్యులు, జిల్లా తాలూకా కాంగ్రెస్ కార్యకర్తలు, ఇతర అనధికార ప్రముఖులు పాల్గొన్నారు.

వ్యవసాయము, ఆరోగ్యము, విద్యలకు సంబంధించిన సుమారు 56 చర్చనీయాంశాలను, జిల్లా ప్లానింగ్ అధికారి ఘూడు గ్రూపులుగా చర్చి వాటిని వర్గీకరించడానికి శ్రీయుతులు అహమ్మద్ షేను (జిల్లా వ్యవసాయిక డిప్యూటీ డైరెక్టరు), పి. చందర్ రావు (పి. డబ్ల్యు. డి. ఇంజనీరు), జగన్నాథం (ప్రాంతీయ విద్యాశాఖా డిప్యూటీడైరెక్టరు) గార్లను నియమించారు.

శాసనసభ్యుడు శ్రీ హయగ్రీవాచార్యులు ప్రసంగిస్తూ, వెనుకబడిన ప్రాంతాలలో విద్యావ్యాప్తికి ప్రభుత్వ యాజమాన్యాన జరుగుతున్న ప్రచార ప్రదర్శనవల్ల సంస్కృతులు గలగడం లేదనీ పల్లియుల కందుబాటులో ఉండే రచనల సంధించి, బుర్రకథలు, నాటకాలు, చలనచిత్రాలు మొదలగు ప్రదర్శనలతో వారిలో చైతన్యాన్ని కలిగించి, తద్వారా వారి మనసులను విశదపరుపు త్రిప్పాలని అన్నారు.

ఎగువ శాసన సభ్యుడు శ్రీ మనోహరరావు మాట్లాడుతూ "వెనుకబడిన ప్రాంతీయులలో చాలామంది వ్యవసాయదారులు కాని, ఈ ప్రాంతంలో నివసనులు. లేకపోవడంవల్ల భూంచి విత్తనాలు, ఎరువులు కొని నవీన పరికరాలతో సేద్యం చేసే ఆర్థిక స్థోమత లేదు. సాధనసంపత్తులకు లేకపోవడంవల్లనైతు. న దృష్టికి తగిన సత్ఫలితాలు సాధించలేకుండ ఉన్నారు. అందుచేత ప్రభుత్వం తక్షణం రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఎరువులు, విత్తనాలు, పరికరాలు ముందర నవాటినిసప్లయిచేయాలి. ఇందుకు గ్రామసంఘాయతీల సహకారం అవసరం" అని అన్నారు.

జిల్లా ప్లానింగ్ సభ్యుడు శ్రీ ఖండారు చంద్ర మౌళీశ్వరరావు మాట్లాడుతూ, ప్రభుత్వం 8 బిల్లాలకు గృహనిర్మాణ సంస్థలకు 1/3 వంతున్ను, రాజధాని నగర గృహనిర్మాణ సహకార సంస్థలకు 2/3 వంతు వ్యయం చేయడం సమంజసం కాదని విమర్శించారు. ఇంకా ఇలా అన్నారు:

"ఈసంవత్సరం లెక్కలను బట్టిచూస్తే ఉత్తర తెలంగాణాకు పరిశయాకు కేటాయించబడిన 12 లక్షల రూపాయలల్లో 10 లక్షలు ఒక్క రాజధాని నగరగృహనిర్మాణ సహకార సంస్థలకే కేటాయించడం జరిగింది. 2 లక్షలు మాత్రమే 8 జిల్లాలకు కేటాయించడం అన్యాయం" అని అన్నారు.

రాష్ట్ర అసెంబ్లీ సభ్యుడు శ్రీ చేతి కేశవరెడ్డి మాట్లాడుతూ "స్వార్థపరులైన కొందరి చేతుల్లో ఎఱువులకోటా ఉండడం మూలంగా సాధారణరైతుకు ఎఱువులు లభ్యంగావడం లేదు. ఎఱువులకోట ప్రత్యేక ప్రభుత్వ అధికారి ఆజమాయిషీలోనో లేక గ్రామ పంచా

(మిగతా 4 వ పేజీలో)

హైదరాబాద్ పాలిటెక్నిక్ సహాయార్థం

రాఫిల్ టిక్కెట్లను ఒక్కొక్కటి రు. 1/- కి కొని (ఆంధ్రప్రదేశ్ లో మాత్రం అమ్మబడుచున్నవి.)

అద్భుత మైన బహుమతులను గెలవండి

శ్రీ ఎ. కాళేశ్వరరావు, అధ్యక్షులు — శ్రీ కె. వి. రంగారెడ్డి, ఉపాధ్యక్షులు

రాఫిల్ కమిటీ

బ్లాక్ హౌస్, సైఫాబాద్, హైదరాబాద్-4

12 వ సంయుక్త వారం!

ఆర్.ఆర్. పిక్చర్సువారి

కార్తవరాయనికథ

డైరెక్షన్....రామన్న

ఎన్.టి. రామారావు, సావిత్రి, రమణారెడ్డి, గిరిజ, ముక్కామల, కన్నాంబ, బాలసరస్వతి, ఇ. వి. సరోజ

ప్రభాత్ హైదరాబాద్ — అలంకార్ సికిందరాబాద్ — లక్ష్మి వరంగల్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

(Trupix) — కర్ణాటక రిలీజ్ —

జయప్రదమైన 4వ సంయుక్తవారం!

ఘోర నేరాలు చేసే ఒక వ్యక్తి పూజ్యుడుగా ఎలా మారేడో చూడండి

బాసు చిత్రమందిర్ వారి

సవేరా

అశోక్‌కుమార్, మీనాకుమారి, బిపిన్‌గుప్త, లీలామిశ్రా, కమ్మూ, ధూమల్, శాంతన్, కుందన్, షీలావాజ్

దర్శకత్వం: సత్యన్ బోస్ — సంగీతం: శైలేష్

రాయల్ హైదరాబాద్ — లిబర్టీ హైదరాబాద్

ఆటల సమయాలు: 9-30, 6-30, 9-30

(Trupix) — శ్రీ సినీకార్పొరేషన్ రిలీజ్ —

జంతు సగరాల వ్యాయామ సమ్మేళనం

హైదరాబాద్, నవంబర్ 19

శ్రీ హనుమాన్ వ్యాయామశాల వారు ఈ నెల 22, 23 తేదీలలో జంటనగరాల ద్వితీయ వార్షిక వ్యాయామ సమ్మేళనాన్ని ఏర్పాటు చేస్తున్నారు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కొండా లక్ష్మణ్ మొదటిరోజు సమావేశానికి, రాష్ట్ర సహకార మంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ రెండవరోజు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఇల్లందలో గోహత్యానిరోధక సమితి స్థాపన

ఇల్లంద, నవంబరు 19

ఆంధ్రప్రదేశ్ గోహత్యా నిరోధక సమితి ఆధ్వర్యంలో నవంబర్ 17 వ తేదీన ఇల్లంద గ్రామంలో శ్రీ తాండ్ర పెద్దయ్య అధ్యక్షతన బహిరంగసభ జరుపబడింది. వరంగల్ జిల్లా గోహత్యా నిరోధక సమితి కార్యదర్శి శ్రీ ముదిగొండ రామలింగం గోహత్యా నిరోధావశ్యకతను వివరించారు. గోహత్యనునిషేధించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

ఈ ప్రతిదారితో గోహత్యా నిరోధ సమితి ఏర్పాటు చేయడమైనది.

అధ్యక్షులు : తాండ్ర పెద్దయ్య, ఉపాధ్యక్షులు: గుండా రాజన్న, కార్యదర్శి: మూల వీరస్వామి, ఈగ శ్రీరాములు, బి. మల్లయ్య, వేముల నారాయణ, తక్కళ్ళపెల్లి స్వామి రావు, ఈగ శ్రీహరి, నల్లబెల్లి యాదగిరి సభ్యులు.

తర్వాత గ్రామ యువకబృందంవారి వైజ్ఞానిక ప్రదర్శనం జరిగినది.

దిగ్విజయమైన 10వ సంయుక్తవారం

వివాహితులకు, అవివాహితులకు, పెద్దలకు, పిన్నలకు, అందరికీ తగిన చిత్రం:—

అనుపమ చిత్రవారి

తలాఖ్

ప్యాలెస్ హైదరాబాద్ — అజంతా సికిందరాబాద్

ఆటల సమయాలు: 3-30, 6-30, 9-30

(Trupix) — ప్రకాష్ పిక్చర్స్ రిలీజ్ —

6 వ దిగ్విజయ సంయుక్త వారం!

చంద్ర ఫిల్మ్స్‌వారి

సోల్వా సార్

దేవానంద్, షహీదాలెహ్‌మాన్, బిపిన్‌గుప్త, ప్రదుమన్‌సింగ్, జగ్‌దేవ్, తున్‌తున్, కమ్మూ,

గృహ నిర్మాణ కార్యక్రమం

(8 వ పేజీ తరువాయి)

యతులు ఆధీనంలో ఉంచి ఎల్లరు రైతులకు ఎలువు అందుబాటులో ఉండేలా చూడడం అత్యవసరం అని అన్నారు.''

శాసన సభ్యులు శ్రీమతి కనకరత్నమ్మ మాట్లాడుతూ ''వెనుకబడిన మహిళా లోకంలో జాగృతిని కలిగించడానికి గ్రామ సేవికల కృషి ఫలించడం లేదు. ఈ మహిళలకు తమ పని పాటల పైనను, కూపీనాలి విషయాల పైనను ఎక్కువగా మనస్సు ఉండడం వల్ల మహిళా సమావేశాలకు గాని సమాజ వికాస మండలులకుగాని వారు రావడంలేదు. కాబట్టి మహిళలకు ఆర్థిక సహాయం చేసి వారిని అభ్యుదయ కార్యక్రమాలలోనికి ఆకర్షించాలి'' అని సూచించారు.

తరువాత ఈ కార్యక్రమాల్లో ఏర్పాటు చేయబడిన గ్రూపు చర్చా సమావేశాల్లో శాసన సభ్యులు శ్రీయుతులు యం. యస్. రాజలింగం, మంథా సాయిలు, కేశవరెడ్డి, ఎన్. రామచంద్రారెడ్డి, ఎ. లక్ష్మారెడ్డి, గోకా రామలింగం ప్రభృతులు పాల్గొన్నారు.

ఈ సమావేశాల్లో సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయబడినవి. వాటిలో శ్రీ జనార్దన్ రెడ్డి ధ్వన్యనుకరణ, థియేటరి సెంటర్ వారి నాటికలు, బతుకమ్మ ప్రభృతుల బృంద గానం, లంబాడి వారి బంజారా నృత్య ప్రదర్శనము, పంచవర్ష ప్రణాళికా విషయాలను సూచించే చలన చిత్ర ప్రదర్శనము'' బుఱ్ఱ కథా గానము, పారిశ్రామిక, వ్యావసాయక ప్రదర్శనము, భరతనాట్య ప్రదర్శనలు ముఖ్యమైనవి ముఖ్య సాంస్కృతిక కార్యక్రమాలు.

జిల్లా కలెక్టరు సమావేశాలను పరిసమాప్తం చేస్తూ ''గ్రూపు చర్చా సమావేశాల తీర్మానాలను ప్రభుత్వానికి సిఫారసుల రూపంలో అంద జేస్తాము, తరువాత జిల్లాకు సంబంధించినంత వరకు మనకు ప్రస్తుత మున్న ఆర్థిక పరిధులలోనే మనం ముందుకు పోవడానికి ప్రయత్నిద్దాం, ఏ మంత్రి సహకారం కోసమో నిరీక్షించడమేమంత సబబుగా కాదు'' అన్నారు. సమావేశ నిర్వహణలు, జిల్లా ప్లానింగ్ ఆఫీసర్ సమావేశాలో పాల్గొన్న అధికార అనధికారులకు కృతజ్ఞతలు సమర్పించారు.

''జనగణ'' జాతీయ గీతగానంతో కార్యక్రమాలు సమాప్తమైనవి.

—స్వ. వి.

సెంట్రల్ రైల్వే - వేలం

అమ్మకపు ప్రకటన

1890 భారత రైల్వేల చట్టం 9 లోని 55 మరియు 56 సెక్షన్ల ప్రకారం, భారీ ఎత్తున ఉన్న, గాజు సామాన్లు, ఇనుప సామాన్లు, కోక్, కోల్ డస్ట్ తదితర చిల్లర సామగ్రి వంటివి డిసెంబరు 7వ తేదీన ఉదయం సికింద్రాబాద్ గూడ్స్‌షెడ్‌లో బహిరంగ వేలంలో అమ్మబడును.

వైకం చెల్లించుటకు షరతులు: అక్కడికక్కడే అసలు మొత్తాన్ని మాత్రమే కొక్క రూపంలో చెల్లించాలి. అధిక విలువగల నోట్లు తీసుకొనబడవు.

వేలం వేయదలచిన వస్తువుల సరియైన వర్ణన, పరిమాణం, సాధ్యతల విషయంలో రైల్వే అధికార్లు ఎట్టి బాధ్యత వహించరు. ఇంతేగాక వేలం వేయదలచిన వాటిని వేలం వేయకుండా నిలిపివేసే అధికారం వారికి ఉన్నది.

వేలం వేయబడే వస్తువుల వివరాలను తెలిపే ముద్రితమైన కాగితాలు దిగువ స్థలములు నుంచి వేలంరోజు నుంచి ఒక వారం లోపున పొందవచ్చును. 1. క్లర్క్-ఇన్-చార్జ్, అస్ - కన్వెర్టెడ్ గూడ్స్ అండ్ పార్సిల్స్ ఆఫీస్, 2. హెడ్ పార్సిల్ క్లర్క్, సికింద్రాబాద్, 3. ది గూడ్స్ ఇన్స్పెక్టర్, సికింద్రాబాద్, 4. ది ఛీఫ్ గూడ్స్ క్లర్క్, హైదరాబాద్, 5. క్లర్క్-ఇన్-చార్జ్, హైదరాబాద్ సిటీ బుకింగ్ ఆఫీస్, మదీనా బిల్డింగ్స్, హైదరాబాద్, 6. హైదరాబాద్, కాచీగూడా, బోలారం స్టేషన్ మాస్టర్లు.

ఇందుకు సంబంధించి పూర్తి వివరాలను సికింద్రాబాద్ మెట్టుగూడాలో ఉన్న సెంట్రల్ రైల్వే క్లెయిమ్స్ సూపరింటెండెంట్ నుంచి తెల్సుకొనవచ్చును.

వస్తువులను 1958 డిశంబరు 6వ తేదీన పగలు 11 గంటల నుంచి 5 గంటల నడుమ సికింద్రాబాద్ లోని అస్ - కన్వెర్టెడ్ గూడ్స్ అండ్ పార్సిల్స్ ఆఫీసులో తనిఖీ చేసుకొనవచ్చును

ఎస్. మెహిదీ అలి
క్లెయిమ్స్ సూపరింటెండెంట్

శ్రీమతి మీనన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ల్లో 15 సంఘటనలు, ఇండియా పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దుల్లో 8 సంఘటనలు జరిగాయని శ్రీమతి మీనన్ తన ప్రకటనలో వెల్లడించారు. విప్లవానికి ముందైతే అప్పటి నాలుగు వారాల్లో తూర్పు సరిహద్దులో 7 సంఘటనలు, ఇండియా పశ్చిమ పాకిస్తాన్ సరిహద్దులో ఒక సంఘటన మాత్రమే జరిగాయనీ ఆవిడ అన్నారు.

తూర్పు పాకిస్తాన్ సరిహద్దుల్లో ఇటీవల భారత సైనిక కమిషన్ కార్యాలయానికి చెందిన ఒక అధికారిని, ఆయన భార్యను దర్శనా రైల్వే స్టేషన్ వద్ద హింసించిన సంఘటనను గూర్చి ప్రత్యేకించి ప్రస్తావించి ''ఇటువంటి దుష్ప్రవర్తనగాని, నానాటికీ పెచ్చు పెరుగుతున్న సరిహద్దు సంఘటనలుగాని పాకిస్థాన్ ప్రభుత్వం తలపెట్టిన కొత్త విధానాన్ని సూచిస్తున్నదీ, లేక సరిహద్దుల్లో అధికారుల బలహీనత వల్ల జరుగుతున్నదీ స్పష్టంగా తెలియటం లేదని'' ఆవిడ అన్నారు.

అయితే, ఈ సంఘటనకు బాధ్యుడైన జమీందార్ పై క్రమశిక్షణచర్య తీసుకొనవలసినదిగా తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినదట. దీనికి సంబంధించిన సమాచారం ఇప్పుడే అందిందని శ్రీమతి మీనన్ అన్నారు.

సరిహద్దు సంఘటనలకు సంబంధించి విడివిడిగా అధికారులు తెలపటంతో పాటు ఇటీవలఅవి మరీమరీ పెచ్చుపెరిగిపోవటం, సరిహద్దు కాపలా కేంద్రాలవద్ద భారత పౌరులపై దౌర్జన్యాలకు పూనుకోవటం, వీటిపట్ల ఆందోళన వెల్లడిస్తూ భారత ప్రభుత్వం పాక్ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఒకలేఖ పంపినదని కూడా ఈ సందర్భంలో ఆవిడ వెల్లడించారు.

పాకిస్తాన్‌కు విదేశ సైనిక సహాయం విషయాన్ని ప్రస్తావించి ''పాకిస్తాన్‌లో ఏర్పడిన కొత్తపరిణామాల దృష్ట్యా చూస్తే యుద్ధోన్మాద ధోరణులను అది అక్కడ మరింత రెచ్చగొట్ట వచ్చునని'' ఆవిడ అన్నారు.

పాకిస్తాన్‌లో రాజ్యాంగాన్ని రద్దు చేయటం, సైనిక పరిపాలన నెలకొల్పటాన్ని గూర్చి శ్రీమతి మీనన్ తన ప్రకటనలో ఇలా అన్నారు:

''స్వాతంత్ర్యంవచ్చిపదేళ్ళైనా ఎన్నికలు జరగకపోవటాన్ని ఇట్టి పాకిస్తాన్‌లో పార్లమెంటరీ సంస్థే లనబడే వాటిలో నరుకు, చాలా మట్టుకు పూజ్యం అన్న విషయం నిజమే. అయినప్పటికీ వాటి రూపాలు అక్కడ ఉండటం జరిగినది. సైనిక శాసనం ప్రకటించబడటంతో అవి కూడా అంతరించిపోయి కామన్ వెల్త్ కూటమిలో ఒకప్రైన పాకిస్తాన్‌లో తొలిసారిగా సైనిక నియంతృత్వం నెలకొల్పబడినది.''

మీర్జాపై ఒత్తిడి తెచ్చి బలవంతంగా అతనిచేత రాజీనామా చేయించిన తర్వాత (రెండవ తిరుగుబాటు) అయూబ్‌ఖాన్ అధ్యక్ష పద్ధతి ప్రభుత్వాన్ని ఏర్పరుస్తున్నానని చేసిన ప్రకటనను ప్రస్తావించి శ్రీమతి మీనన్ ఇలా అన్నారు:

''అధ్యక్ష పద్ధతి ప్రభుత్వాన్ని ఏర్పరచటం అంటే అధ్యక్షుడిని ప్రజలు ఎన్నుకోవాలి. కాని అక్టోబర్ 27 వ తేదీన (మీర్జా చేత బలవంతగా రాజీనామా ఇప్పించటం అనేరెండవ తిరుగుబాటు జరిగిన రోజున) వింత వింత సంఘటనలు జరిగాయి. ఆరోజు మధ్యాహ్నం ఒక ప్రధాని, అతని మంత్రి వర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఆ ప్రధాని ఏం చేశాడంటే ఎటువంటి మొహమాటం లేకుండా తనని పదవిలో నియమించిన అధ్యక్షుడిని పదవినుంచి తొలగించి పూర్తి అధికారాన్ని స్వీకరించాడు. మీర్జాను ప్రొద్దున్నే వెళ్లవారు ఝామున చడీచప్పుడూ కాకుండా క్వెట్టా పంపించేశారు. కొద్ది రోజుల తర్వాత ఇంగ్లండ్ వెళ్ళిపోవటానికి అతనికి అనుమతి ఇవ్వబడినది.''

స్వేచ్ఛాదేశంగా పాకిస్తాన్ అవిధంగా చాలించి, ప్రస్తుతం అక్కడ సాగుతున్న పరిపాలనపై వ్యాఖ్యానించటానికి ప్రజలకుగాని, పత్రికలకు గాని హక్కు తృణీకరించబడి ''మార్షల్ లా క్రింద'' అది ఒక నేరంగా పరిగణించబడే పరిస్థితుల్లో చిక్కుతుందని శ్రీమతి మీనన్ అన్నారు.

శ్రీమతి మీనన్ ప్రకటన చదవటం పూర్తి అయిన తర్వాత కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ డాంగే, తదితరులు అనేక మంది పాకిస్తాన్ పరిణామాలను చర్చించటానికి ప్రత్యేకం ఒక రోజును కేటాయించాలని కోరగా విదేశ వ్యవహారాలపై చర్చ సందర్భంలో (ప్రత్యేకం వేరే చర్చకు బదులు) వాటిని గూర్చి చర్చ జరపటం మంచిదని భావిస్తున్నానని శ్రీ నెహ్రూ అన్నారు.

తిమ్మాజీపేటలో గ్రంథాలయ స్థాపన

తిమ్మాజీపేట, నవంబరు 19

మహబూబ్‌నగర్ జిల్లా, తిమ్మాజీపేట గ్రామ యువజన సంఘం తరఫున ''వచనాలయం-తిమ్మాజీపేట'' అనే ఒక గ్రంథాలయం స్థాపించబడింది. స్థానిక ఉపాధ్యాయులు శ్రీ యాదగిరి శర్మ ఆంగ్ల దిన పత్రిక, హిందూ, యువ జనులందరూ కలిసి తెనుగుదిన, వార, మాసపత్రికలను తెప్పించే యేర్పాట్లు జరిగాయి. శ్రీ యాదగిరి శర్మ సర్వ బాధ్యతలూగల గ్రంథాలయాధికారిగా నియమించబడినారు.

సూర్యాపేట తాలూకా ముదిరాజ మహాసభ

హైదరాబాద్, నవంబరు 18

సూర్యాపేట తాలూకా ముదిరాజ మహాసభ సమావేశం నవంబరు 30 వ తేదీన సూర్యాపేటలో జరుగుతుంది. హైదరాబాద్ మేయరు శ్రీ కె. కె. ముదిరాజ్ అధ్యక్షత వహిస్తారు. వెనుకబడిన తరగతుల సమస్యలను గూర్చి శ్రీయుతులు గౌతులచ్చన్న, అన్నం విశ్వనాథరావ్, అడ్వొకేట్ శ్రీ సి. శ్రీరాములు, మొదలైన ప్రముఖులు ప్రసంగిస్తారు.

మహిళా పాఠశాలలు

(1వ పేజీ తరువాయి)

తెలంగాణా ప్రాంతంలోను ప్రాంతాని కొక పాఠశాల చొప్పున నెలకొల్పటానికి నిర్ణయింప బడినది.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన 5వ తరగతిగాని, తెలంగాణాప్రాంతానికిచెందిన పాత 4వ తరగతిగాని ప్యాసయిన కుటుంబీకులకు, అనాథలకు, పేద ఇల్లాండ్రకు మాత్రమే ఈ పాఠశాలలలో ప్రవేశం కల్పింపబడుతుంది.

మొదటి సంవత్సరం పాఠశాలకు 40 మంది చొప్పున విద్యార్థినులు చేర్చుకోబడతారు.

ఈ పాఠశాలల్లో బోధన కాలపరిమితి 3 సంవత్సరాలుగా నిర్ణయింపబడినది. వీటిలో మొదటి రెండేళ్ళలోను, 8వ తరగతి ప్రభుత్వ పరీక్షకు కూర్చొనటానికి తగిన సాధారణ విద్యా బోధన జరుగుతుంది. 3వ సంవత్సరంలో హయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ ఉపాధ్యాయ శిక్షణ ఇవ్వబడుతుంది.

పాఠశాలల్లో చదువుకునే కాలంలో విద్యార్థినులకు నెల కి 30 రూపాయల చొప్పున జీవన భృతి ఇవ్వబడుతుంది. వారు పాఠశాలకు రుసుము చెల్లించవలసిన పనిలేదు. ప్రతి పాఠశాలకు ఒక వసతి గృహం ఉంటుంది. ఈ వసతి గృహాలలో విద్యార్థినులకు ఉచిత నివాస సౌకర్యాలు యేర్పాటు చేయ బడుతాయి.

ప్రతి పాఠశాలకు అనుబంధంగా ఒక మోడల్ ప్రాథమిక పాఠశాల ఉంటుంది. ఆ పాఠశాలలో 1 మొదలు 5 వరకు తరగతులు నిర్వహింపబడతాయి. ఆ ప్రాథమిక పాఠశాలలోచేరే పిల్లలకు బట్టలకు, పుస్తకాలకు తగిన అలవెన్సు ఇవ్వటమో లేదా మధ్యాహ్నం భోజనం పెట్టడమో జరుగుతుంది. ఆ రెండు పద్ధతులలో ఏది కావాలని తలిదండ్రులు కోరితే అదే ఏర్పాటు చేయబడుతుంది.

పాఠశాలలకు, హాస్టల్సుకు శాశ్వత భవనాలు నిర్మింపబడినప్పుడు ఈ ప్రత్యేక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఉచిత నివాస సౌకర్యాలు ఏర్పాటు చేయబడతాయి.

ప్రధానికి జగ్గయ్యపేట పంచాయతీ విరాళం

జగ్గయ్యపేట, నవంబరు 19

ఉదయం పట్టణములోని అన్ని ఎలిమెంటరీ పాఠశాలలలోని బాల బాలికలకు, హైస్కూలు విద్యార్థులకు ఆటల పోటీలు జరుపబడినవి.

సాయంత్రం 4 గంటలకువ్యాయామ ప్రదర్శన జరిగినది. బహిరంగ సభకు హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ డి.వి. చలపతిరావు అధ్యక్షత వహించారు, శ్రీ డాక్టరు మొరిశెట్టి బసవరాజు ప్రసంగించారు. ఆటల పోటీలలో గెలిచిన బాల బాలికలకు సుమారు వందమందికి కృష్ణా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బండి తిరుపతయ్య చేబహుమతులు పంచిపెట్టబడినవి.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ తురక పల్లి... ఆంజనేయులుగారి వందన సమర్పణతో సభ ముగిసినది. సభానంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టబడినవి.

పంచాయతీవారు నెహ్రూగారికి తమ శుభాకాంక్షలు అందజేస్తు ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఎరువుల ఫ్యాక్టరీ స్థాపించుటకు ప్రయత్నించ వలసినదిగా కోరుతూ 70 రూపాయిలు విరాళము పంపారు.

వాలీబాల్ టోర్నమెంటు

హైదరాబాద్, నవంబరు 20

జమ్ షెడ్‌పూర్‌లో జరిగే జాతీయ వాలీబాల్ పోటీలకు ఒక జట్టును ఎన్నుకొనేందుకు గాను హుయిదరాబాద్ కేంద్ర వాలీబాల్ సంఘం ఒక టోర్నమెంటును ఏర్పాటు చేయటానికి నిర్ణయించినది.

స్కూళ్ళు, కళాశాలలు, పోలీసు, సైనికదళాలు, ప్రైవేట్ క్లబ్బులకు సెంట్రల్ జట్టులు ఈ టోర్నమెంటులో పాల్గొనవచ్చు. ఈ టోర్నమెంటులో పోటీలు లీగ్ పద్ధతిపై జరుగుతాయి. పోటీలు చాదర్‌ఘాట్‌లో లిబ్రరీ గ్రౌండ్‌లో డిసెంబర్ ఒకటవ తేదీ నుంచి ప్రారంభమవుతాయి.

బెనారస్ విశ్వవిద్యాలయం

(1వ పేజీ తరువాయి)

ఉన్నారు.

డాక్టర్ శ్రీమాలి తన ప్రసంగంలో యూనివర్శిటీ ఎప్పుడు తెరవబడేదీ విస్పష్టంగా ప్రకటించలేదు. సాధ్యమైనంత త్వరలో అది తెరవబడేటట్టు చేయటానికి ప్రయత్నిస్తానని మాత్రం అన్నారు. అయితే యూనివర్శిటీని తెరువవలసినదిగా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌ను తాను ఆదేశించ లేనని మట్టుకు స్పష్టంగా అన్నారు. దానిని నిర్ణయించే బాధ్యత కౌన్సిల్‌దే అని ఆయన అన్నారు.

బెనారస్ విశ్వవిద్యాలయాన్ని తిరిగి తెరవాలన్న విషయంపై లోక్ సభలో ఈ రోజున దాదాపు మూడున్నర గంటలపాటు తీవ్రంగా చర్చ జరిగినది. డాక్టర్ రామ్ సుభాగ్ సింగ్ చర్చను ప్రారంభించారు.

అలంపురం, వెంకటరామన్న గూడెంలలో పశు ప్రదర్శనలు

తాడేపల్లి గూడెం, నవంబరు 18

గోసంరక్షణ వారోత్సవసందర్భమున మొన్న అలంపురం గ్రామాన పెంటపాడు జాతీయ వికాస కేంద్రం వారు, నిన్న వేంకటరామన్న గూడెమున తాడేపల్లి గూడెం జాతీయ వికాస కేంద్రం వారు పశు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. జిల్లా పశు వైద్యాధికారి శ్రీ సూర్యనారాయణ మేలు పశువుల యజమానులకు బహుమతులు పంచారు. సభలో జిల్లా డెవలప్ మెంటు ఆఫీసర్లు శ్రీయుతులు తాయి ప్రక్లోదరావు (పెంటపాడు), ఎస్. వి. ఆర్. నరసింహమూర్తి (తాడేపల్లిగూడెం) తాడేపల్లి గూడెం మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ పి. వాసుదేవరావు మొదలగు వారు ప్రసంగించారు.

సదాశివపేట

సదాశివపేట, నవంబర్ 19

రామ మందిరము లో ఉదయం 10 గంటలకు ప్రముఖ కాంగ్రెస్ కార్యకర్త యగు శ్రీ బచ్చువెంకటేశ్వర గుప్త అధ్యక్షతలో బాల బాలికల చేతి పనుల పోటీలు బాలకవి సమ్మేళనం, ఉపన్యాసములు జరుపబడినవి. అధ్యక్షుల వారు బాల బాలికలకు బహుమతులు పంచిపెట్టారు. సాయంత్రం 5 గంటలకు బసవేశ్వర మందిరమున డెవలప్ మెంటు వారి ఆధ్వర్యంలో ఆటలపోటీలు, సినిమా ప్రదర్శనం జరుపబడనవి.

తూర్పు పాకిస్తాన్ ట్రెయిన్ ప్రమాదం: 14 మంది మృతి

ఢాక్కా, నవంబర్ 19

ఇక్కడికి 120 మైళ్ళ దూరంలో ఉన్న లక్ష్మా స్టేషన్ వద్ద నేటి ఉదయం చిట్టగాంగ్ మెయిల్, ఒక గుడ్స్ ట్రెయిన్ ఢీకొని ఆ సందర్భంగా సంభవించిన ప్రమాదంలో 14 మంది ప్రయాణీకులు చనిపోయారు. 14మంది గాయపడ్డారు.

—

డెమాస్కస్, నవంబర్ 20

గత ఆదివారం నాడు మూడు టర్కిష్ జెట్ విమానాలు సిరియా అంతరిక్ష సరిహద్దును (జెర్యాసియా ప్రాంతంలోని సిరియా సరిహద్దు మీదుగా) అతిక్రమించినట్టు డెమాస్కస్ రేడియో నేడు ప్రకటించినది.

ముక్పాల్‌లో

ముక్పాల్‌లో మాధ్యమిక పాఠశాల విద్యార్థులు ప్రభాత ఫేరీ, జండావందనములు జరిపారు. ఆటల పోటీలు జరిగినవి.

Printed and Published by Srimati Sita Yudhvir at Vir Milap Press Mukarramjahi Road, Hyderabad. Editor: K. S. Subrahmanyam

స్నేహభావంతో సమస్యల పరిష్కారం

ప్రపంచ రాజ్యాలకు కామన్వెల్తు ఆదర్శ ప్రాయమని భారత, కెనడా ప్రధానుల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబర్ 19

విభిన్న దృక్పథాలు కల దేశాలను ఒక "కుటుంబం"లోకి చేర్చటంలో కామన్వెల్తు నిర్వహించిన పాత్రను భారత ప్రధాని శ్రీ నెహ్రూ, కెనడా ప్రధాని శ్రీ జాన్ జి. డీఫెన్ బేకర్, నేడు ప్రకటించారు.

కెనడా ప్రధాని గౌరవార్థం ప్రధాని శ్రీ నెహ్రూ ఏర్పాటు చేసిన విందులో లేవబట్టికి ఈ స్నేహబంధం ఉభయ ఉభయ ప్రధానులు ప్రసంగించారు ఈ దేశాలను ఒక చోట బంధించి ఉంచుతున్నది అని నెహ్రూ అన్నారు. పార్లమెంటు సభ్యులు, భారత ప్రధాన న్యాయమూర్తి, శ్రీమతి డీఫెన్ బేకర్ సభ్యులు హాజరైనారు.

శ్రీ డీఫెన్ బేకర్ తమ ప్రసంగంలో కామన్వెల్తు నిర్వహిస్తున్న పాత్ర నుగురించి ప్రస్తావిస్తూ ఇలా అన్నారు:

''ప్రపంచ ప్రజలమధ్య ఇప్పుడు మీరు (నెహ్రూ) ప్రస్తావించినటువంటి మానవ సమాజ వాతావరణాన్ని మనం సృష్టించగల్గినట్టయితే ఆనాడు మన మధ్య మరో కొత్త ప్రపంచం ఉంటుంది. మీరు మాతో కాని, మేము మీతో కాని ఎన్నటికైనా యుద్ధానికి తలపడటం సంభవమా అన్న ఆలోచన కూడా రాకుకల్గదు. అది సంభవంకాదుకూడా. అందుకే వేర్వేరు దేశాలు, స్వతంత్ర దేశాలు అయినప్పటికీ ఒక విధమైన సోదర భావంతో, కొన్ని ఉమ్మడి సూత్రాలను సంపూర్ణంగా సాధించటానికిగాను ఈ కుటుంబంలో మనం సమకమయ్యాం.''

అంతకు ముందు ప్రసంగించిన ప్రధాని నెహ్రూ కామన్వెల్తు కూడా స్వతంత్ర దేశాలు ఉండవచ్చునని మొదట దారి చూపించినది కెనడాయేనని అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

''భారత దేశం రిపబ్లిక్‌గా అవతరించటంతో కామన్వెల్తు అంతకు ముందు ఎదుర్కొని సమస్య ఉత్పన్నమైనది. ఇక్కడ ఒక విషయాన్ని, రహస్యంగా భావించదగిన విషయమే బనప్పటికీ చెప్పటం అనుచితం కాదనుకుంటాను. ఆ పరిస్థితి నుంచి బయట పడటానికి లండన్‌లో కామన్వెల్తు ప్రధానుల సమావేశంలో ఉన్న కెనడా ప్రతినిధి చాలా సహాయం చేశారు. మేము రిపబ్లిక్‌గా మారినప్పటికీ కామన్వెల్తు దేశాలతో సన్నిహిత సంబంధం కల్గి ఉండాలని వాంఛించాం. కెనడా కూడా మేము కామన్వెల్తు ఉండిపోవాలన్న అభిప్రాయం కల్గి ఉన్నది. ఇతర దేశాలు కూడా అలాగే అభిప్రాయపడిన వనుకొనండి కాని కెనడా ప్రధాని ఈ విషయంలో చాలా సహాయం చేశాడు.''

అనేక విషయాలపై భారత, కెనడా దేశాల అభిప్రాయాలు ఒకే విధంగా ఉన్నవి అని నెహ్రూ అన్నారు. కూర్పు ఆసియాలో, ఇండోచైనాలో కెనడా, భారత దేశాలు కలిసి కొన్ని బాధ్యతలను అంగీకరించి నేటికీ నిర్వహిస్తూ ఉన్నాయి. ఇతర చోట్లలో కూడా ఇలాంటిది జరిగినది.

అన్ని సమస్యలను పరిష్కరించటానికి స్నేహమార్గం ఉత్తమమైనదని శ్రీ నెహ్రూ అన్నారు.

కోర్టు నోటీసు

I వ మునిసిఫ్ కోర్టులో, బెంగుళూరు

ఓ. ఎస్. నెం. 397/58

వాది:- ది జాయింట్ స్టాక్ కంపెనీ లక్ష్మీ విలాస్ ఫ్యాక్టరీ, ప్రొప్రైటరు సి. శ్రీరాములు. నెం. 1, మూగడి రోడ్డు, బెంగుళూరు-2

V VS

ప్రతివాది:- బుద్దూలు యాదగిరి, Ex. క్లాత్ మర్చెంట్, గౌలిగూడ చమన్, హైద్రాబాదు (ఆంధ్రా స్టేట్)

ప్రతివాదికి ఇందుమూలమున తెలియపరిచినదేమనగా, జప్తిఖాతా బాబుతు మీరు వారికి యివ్వవలసిన రు. 1,254-0-9 లు సాలుకు నూటికి రు. 6-0-0 చొప్పున వడ్డీతోనున్నూ, కోర్టు ఖర్చులతోనున్నూ, దానిమీద ఇప్పటివడ్డీతోనున్నూ, మీ నుండి రాబట్టుటకు మీమీద పైవాదితెచ్చిన దావా 29-11-1958 ఉదయం 11 గంటలకు హాయిదా వేయబడింది. మీరారోజున స్వయంగాగాని, మీ అధికారము పొంది ముఖ్య ప్రశ్నలకు సమాధానం యివ్వగల ఇన్‌స్ట్రక్షన్స్ కలిగిన అడ్వకేటు ద్వారాగాని కోర్టుకు హాజరు కావలయును. లేని యెడల దావామీపరోక్షమున ఆ రోజున తీర్మానింపబడి ఎక్సుపార్టీగా డిక్రీ యివ్వబడును.

కోర్టువారి అనుమతిని

సంతకము: సుబ్బయ్యశెట్టి, బి. ఎ. బి. యల్. వాది తరపు అడ్వకేటు, No. 57-58, అవెన్యూ రోడ్డు బెంగుళూరు-2.

ట్రిబ్యునల్ తీర్పు నిలుపుదల

(1 వ పేజీ తరువాయి)

ట్రిబ్యునల్ తప్పు చేసినదని వాదించారు. అంతేకాక కాంగ్రెస్ పార్టీ రమ కట్టులు అప్పులుచారు ఏజెంటులని, లేక వారిని ఆయన ఏజెంటులుగా పరిగణించాలని ట్రిబ్యునల్ నిర్ణయించటం, పార్టీ నేతల ఖర్చులను కూడా తమ వాటాలో చేర్చాలని నిర్ణయించటం కూడా తప్పని ఆయన వాదించారు. అక్రమదర్శనలేవి క్రిమినల్ చర్యలు గనుక అలాటి చర్యలకు దిగాడన్న ఆరోపణ చేసినప్పుడు ఆ ఆరోపణను కచ్చితంగాను, లేక మాత్రమైన సందేహం లేకుండాను రుజువు పరచవలసిన బాధ్యత ఎన్నికల పిటిషనర్‌పై ఉంటుందని ట్రిబ్యునల్ ప్రకటించినది. కాని సాక్ష్యాన్ని పరిశీలించటంలోను, అప్పీలుదారుకు వ్యతిరేకంగా తీర్పునివ్వటంలోను ట్రిబ్యునల్ ఈస్థాయిని పాటించలేదని ఆయన అన్నారు.

ఎన్నికల పిటిషనర్లు అప్పులాదారంటే ద్వేషము, అసూయ ఉన్నాయని, ఆయనకు వ్యతిరేకంగా సమర్పించబడిన సాక్ష్యంబొత్తిగావిలువలేనిదని, దానిలో సత్యం కాని, న్యాయాన్యాయ విచక్షణ కాని లేశమాత్రమైనా లేదని ట్రిబ్యునల్ నిర్ణయించి ఉండవలసిందని శ్రీ రాజుగారు అన్నారు.

ట్రిబ్యునల్ తీర్పుచట్టానికి, సాక్ష్యాధారానికి విరుద్ధంగా ఉండటమే కాకుండా విచారణ పద్ధతి లోపభూయిష్టంగా ఉండటం మూలాన తీర్పు దోషపూరితమైనదని శ్రీ రాజుగారు అన్నారు. ఎన్నికల పిటిషనరు కోరికపై విచారణ తీసుకొన్నారు.

నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అప్పులుచారు ఏజెంటులని, లేక వారిని ఆయన ఏజెంటులుగా పరిగణించాలని ట్రిబ్యునల్ నిర్ణయించటం ప్రజా స్వామ్య వ్యవస్థలో పనిచేసే పార్టీల గుర్తించబడిన సూత్రాలన్నిటికీ విరుద్ధంగా ఉన్నదని, దీనివల్ల ట్రిబ్యునల్ అనుసరించిన పద్ధతి, చూపించిన కారణాలు, తీసుకొన్న నిర్ణయాలు అన్నీ దోషపూరితమైనాయని ఆయన అన్నారు.

ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సరిగా అర్థంచేసుకుంటే అక్రమ చర్యలు అభ్యర్థి స్వయంగా కాని, లేక ఆయన తరపుంటుకాని, లేక అభ్యర్థి అనుమతిని పొందిన ఎవరేని వ్యక్తికాని చేసి ఉండాలి. కాని 123 వ సెక్షన్‌లోని వివరణ క్రిందకు వచ్చే ప్రతివ్యక్తి 199 వ సెక్షన్ అర్థంప్రకారం ఏజెంటు అవుతాడని, ఆయన చర్యలకు అభ్యర్థి అనుమతి ఇచ్చినట్టు వేరే రుజువు పరచవలసిన అవసరంలేదని, చట్టరీత్యా ఆ విషయాన్ని అంగీకరించ వచ్చునని ట్రిబ్యునల్ వెలిబుచ్చిన అభిప్రాయం తప్పని, నెగ్గజాలదని ఆయన అన్నారు.

శ్రీ రాజుగారి తరఫున అడ్వొకేట్ జనరల్ శ్రీ డి. నరసరాజు, కె. కృష్ణమూర్తి హాజరైనారు. ప్రతివాది తరఫున శ్రీ సి.పి. సారథి అడ్వొకేట్ నోటీసు తీసుకొన్నారు.

నేడు మ్యాటనీతో ప్రారంభం

అన్నపూర్ణా వారి

* తోడి కోడళ్లు *

(రాష్ట్రపతి బహుమతి గెలుపొందిన చిత్రం)

నటీనటులు: సావిత్రి, నాగేశ్వరరావు, రంగారావు, రేలంగి



రాజేశ్వర్-సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-30, 6-00, 9-30

(Trupix) —నవయుగ రిలీజ్—

నేడు 2-30 గంటలకు మ్యాటనీతో ప్రారంభం

మహీ ప్రొడక్షన్స్ వారి

శ్రీ గౌరీ మహాత్మ్యం

(రంగులలో కువలకుమారి డ్యాన్సులు)

ఎన్.టి.రామారావు, శ్రీరంజని, రేలంగి, ముక్కామల, సీత, సూర్యకాంతం, బాలకృష్ణ

ఆటల సమయాలు: 2-30, 6-30, 9-15

కమల్ టాకీస్ - హైదరాబాద్

(Cima) —ఉదయశ్రీ పిక్చర్స్ రిలీజ్—

విజయవంతమైన 6వ సంయుక్త వారం!

తెలుగులో మొట్టమొదట సారిగా "రాక్-ఎన్-రోల్" డాన్సును ప్రవేశపెట్టిన చిత్రం

తారాగణం:

సావిత్రి, ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన, పుష్పవల్లి, ఆర్. నాగేశ్వరరావు, గుమ్మడి, సూర్యకాంతం, ఛాయాదేవి

దిల్‌షాద్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటల సమయాలు: 2-15, 6-00, 9-45

మార్కండేయ వరంగల్ — హనుమాన్ రాయచూర్

— చక్రమియా రిలీజ్ —

(TRUPIX)

86వ సంయుక్త రోజు

ఈ చిత్రం శత దినోత్సవం జయప్రదంగా నడవాలని 29వ తేదీన ఈ చిత్రంలోని నటీనటులంతా స్వయంగా స్టేజి పైకి విచ్చేస్తారు

అనుపమ వారి

అత్తా ఒకింటి కోడలే!

జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, గిరిజ, పెదనూళ్ల, హేమలత, ప్రమీల, సూర్యకాంతం, చదలవాడ, సీత

సాగర్ హైదరాబాద్ — చిత్ర సికింద్రాబాద్

ఆటల సమయాలు 2-15, 6-00, 9-30

— సూర్యా రిలీజ్ —